




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 12 సంచిక : 206 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 1 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :206 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 1 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## ఇది లక్షద్వీప్ కాదు... వైజాగ్!

### ఆసక్తికర వీడియో పంచుకున్న మంత్రి నారా లోకేశ్



- ఏపీ పర్యాటక రంగ ప్రమోషన్‌పై మంత్రి లోకేశ్ దృష్టి
- సోషల్ మీడియా వేదికగా ఆకట్టుకుంటున్న ప్రచార వీడియో
- ఇది లక్షద్వీప్ కాదు వైజాగ్ అంటూ ఆసక్తికర పోలికలు
- ప్రకృతి, ఆధ్యాత్మికత, అవకాశాల సంగమం ఏపీ అని ట్వీట్

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగ అభివృద్ధిపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా సోషల్ మీడియా వేదికగా ఒక ఆసక్తికరమైన ప్రచార వీడియోను ఆయన పంచుకున్నారు.

- మిగతా2లో

## క్వాంటం అప్లికేషన్లతో ఆంధ్రప్రదేశ్ కే తొలి ప్రయోజనాలు


- 'మేడ్ ఇన్ అమరావతి' బ్రాండ్‌తో క్వాంటం హార్డ్ వేర్ ఉత్పత్తి లక్ష్యం
- ఏప్రిల్ 14న అమరావతిలో దేశంలోనే తొలి ఓపెన్ క్వాంటం కంప్యూటర్ ప్రారంభం
- 2030 నాటికి గ్లోబల్ క్వాంటం హబ్?గా ఏపీని తీర్చిదిద్దేలా ప్రణాళిక
- క్వాంటం హార్డ్ వేర్ తయారీ ఎకోసిస్టంపై సీఎం చంద్రబాబు కీలక రౌండ్ టేబుల్ సమావేశం




పెన్ పవర్ డెస్క్:క్వాంటం కంప్యూటింగ్ అప్లికేషన్ల ద్వారా లభించే ప్రయోజనాలను దేశంలోనే తొలిగా అందుకునేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తు సాంకేతికత అయిన క్వాంటం కంప్యూటింగ్‌లో 'ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్'ను అందిపుచ్చుకోవడం ద్వారా రాష్ట్రానికి అపార అవకాశాలు లభిస్తాయని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో 'అమరావతి క్వాంటం వ్యాలీ - క్వాంటం హార్డ్ వేర్ మాన్యుఫాక్చరింగ్ ఎకోసిస్టమ్' అనే అంశంపై జరిగిన ఉన్నత స్థాయి రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జాతీయ క్వాంటం మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్న అమరావతి క్వాంటం వ్యాలీ (ఏక్యూవీ), దేశానికే ప్రగతి ప్రేరకంగా నిలుస్తుందని అన్నారు.

ఈ కీలక సమావేశానికి నేషనల్ క్వాంటం మిషన్ డైరెక్టర్ జేబీవీ రెడ్డి, స్టేట్ క్వాంటం మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్, ఐబీఎం డైరెక్టర్ అమిత్ సింఘీతో పాటు సీడాక్, సీడాట్, డీఆర్‌డీవో, బార్క్ వంటి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. మూడు దశాబ్దాల క్రితం ఐటీని అందిపుచ్చుకుని హైదరాబాద్‌ను నాలెడ్జ్ ఎకానమీగా మార్చిన స్ఫూర్తితో, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీని ఏపీ అభివృద్ధికి చోదకశక్తిగా మలుస్తామని చంద్రబాబు వివరించారు. గతంలో ఐటీ నిపుణుల కోసం ఇంజనీరింగ్ కాలేజీలు, ట్రిపుల్ ఐటీలను ఏర్పాటు చేసినట్లే,

- మిగతా2లో



## ఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత...

### నేడు లోక్‌సభలో కీలక బిల్లు


- ఏపీ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధ హోదా
- బుధవారం నాడు లోక్‌సభలో ఏపీ పునర్‌వ్యవస్థీకరణ సవరణ బిల్లు
- విభజన చట్టంలోని సెక్షన్ 5కు సవరణ చేయనున్న కేంద్రం
- ఇప్పటికే ఏపీ అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం
- జూన్ 2, 2024 నుంచి సవరణ అమల్లోకి వచ్చేలా నిబంధన

- మిగతా2లో

## ఏపీలో చేనేతలకు 'పవర్' గిఫ్ట్... నేటి నుంచే!

- చేనేత మగ్గాలకు 200, పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్
- ఏప్రిల్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా పథకం అమలు
- లక్షకు పైగా చేనేత కుటుంబాలకు ప్రత్యక్షంగా లబ్ధి
- పథకం కోసం ఏటా రూ.150 కోట్లు వెచ్చించనున్న ప్రభుత్వం
- ఎన్నికల హామీని నెరవేర్చిన ఎన్డీయే ప్రభుత్వం

- మిగతా2లో



## బందరులో ఒక బఫూన్ ఉన్నాడు



- మంగళగిరి టీడీపీ ఆఫీసులో మంత్రి కొల్లు రవీంద్ర మీడియా సమావేశం
- వైసీపీ నేత పేర్ని నానిపై తీవ్ర విమర్శలు
- మడ అడవులు ఆక్రమించి పేర్ని నాని అక్రమంగా చెరువులు తవ్వారన్న ఆరోపణ
- తప్పు చేసిన వారిని ఎవరినీ వదిలిపెట్టబోమని అధికారులకు ఆదేశాలిచ్చినట్లు వెల్లడి

- మిగతా2లో

### పవన్ కల్యాణ్ శాఖకు జాతీయ స్థాయిలో అవార్డుల పంట..

## 24వ స్థానం నుంచి అగ్రస్థానానికి ఏపీ



- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలోని పంచాయతీరాజ్ శాఖకు 5 జాతీయ అవార్డులు
- రెండు విభాగాల్లో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన ఆంధ్రప్రదేశ్
- గత ప్రభుత్వ హయాంలో 24వ స్థానం నుంచి మొదటి స్థానానికి ఎగబాకిన ఏపీ
- పల్లెపండుగ, పల్లె వెలుగు వంటి కార్యక్రమాలతో మెరుగైన పనితీరు
- ఈ పురస్కారాలను ప్రకటించిన కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ

- మిగతా2లో

## కాంగ్రెస్ నేతలు రాజకీయ రాబందుల్లా తయారయ్యారు

- ప్రపంచ సవాళ్ల మధ్య భారత్ నిలకడగా ఉందని వ్యాఖ్య
- కాంగ్రెస్ వదంతులు వ్యాపింపజేస్తోందని తీవ్ర విమర్శలు
- గుజరాత్‌లోని డీసా ఎయిర్‌బేస్‌ను ప్రారంభించిన ప్రధాని
- ఈ ప్రాజెక్టు ఆలస్యానికి కాంగ్రెసే కారణమని ఆరోపణ
- దేశ ఐక్యతకు పాటుపడాలని ప్రజలకు పిలుపు



పెన్ పవర్ డెస్క్:ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఇంధన, భౌగోళిక రాజకీయ సవాళ్లు నెలకొన్నప్పటికీ, భారతదేశం స్థిరంగా ఉందని స్పష్టం చేశారు. మంగళవారం గుజరాత్‌లోని వావ్-థరాడ్‌లో రూ.19,800 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ ఐక్యతను దెబ్బతీస్తూ, కాంగ్రెస్ వదంతులను ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు రాజకీయ రాబందుల్లా తయారయ్యారని మండిపడ్డారు.పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, యుద్ధ పరిస్థితుల కారణంగా ప్రపంచ ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం పడుతోందని మోదీ అన్నారు. "ప్రపంచంలోని ఎన్నో దేశాలు

- మిగతా2లో

## అమెరికా సాయం చేయదు.. మీ ఆయిల్ మీరే తెచ్చుకోండి

### మిత్రదేశాలపై ట్రంప్ ఫైర్



- ఇరాన్‌పై దాడులకు సహకరించని మిత్రదేశాలపై ట్రంప్ ఆగ్రహం
- మీ ఆయిల్‌ను మీరే తెచ్చుకోండి అంటూ 'ట్రూత్ సోషల్'లో పోస్ట్
- అమెరికా నుంచి కొనుగోలు చేయండి లేదా బలవంతంగా తెచ్చుకోండి అని సూచన
- హర్మూజ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధించడంతో పెరిగిన చమురు ధరలు

- మిగతా2లో

## ఒక్కడు... 27 బైకులు చోరీ చేశాడు!

- ప్రకాశం జిల్లాలో ఘరానా దొంగ అరెస్ట్
- 27 బైకులు చోరీ చేసిన వైనం
- చెడు వ్యసనాల కోసమే దొంగతనాలు చేస్తున్నట్లు వెల్లడి
- నిందితుడి నుంచి రూ.10 లక్షల విలువైన బైకులు స్వాధీనం
- అరెస్ట్ సమయంలో కిలోకు పైగా గంజాయి కూడా పట్టివేత

- మిగతా2లో



పెన్ పవర్ డెస్క్:ఒకటి కాదు రెండు కాదు... ఏకంగా 27 బైకులను ఒక్కడే చోరీ చేశాడు. చెడు వ్యసనాలకు బానిసై, సులభంగా డబ్బు సంపాదించేందుకు దొంగగా మారిన ఓ వ్యక్తిని ప్రకాశం జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి సుమారు రూ.10 లక్షల విలువైన 27 మోటార్‌సైకిళ్లను, కిలోకు పైగా

## మా పంటలు ఎండిపోతుంటే అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తారా?

### ఏపీ ప్రభుత్వంపై మంత్రి జూపల్లి ఆగ్రహం

- శ్రీశైలం జలాశయంలో నీటి నిల్వలు తగ్గినా ఏపీ విద్యుత్ ఉత్పత్తి చేస్తోందన్న జూపల్లి
- ఏపీ ప్రభుత్వం కనీసం తాగడానికి నీళ్లు కూడా లేకుండా చేస్తోందని ఆవేదన
- రైతుల హక్కులు కాలరాస్తే ఊరుకోబోమని హెచ్చరిక

- మిగతా2లో



## తెలంగాణలో ఐదు రోజుల పాటు వర్షాలు

- ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసే అవకాశం ఉందని వెల్లడి
- గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం
- పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ శాఖ

- మిగతా2లో



## నేటి నుంచి తెలంగాణలో చికెన్ దుకాణాలు బంద్..

- పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్‌లు పెంచాలని చికెన్ షాపు యజమానుల డిమాండ్
- ఇటీవల గతంలో కంటే మార్జిన్‌లు తగ్గించారని ఆవేదన
- కిలో చికెన్‌పై రూ.30 మార్జిన్ ఇవ్వాలని డిమాండ్

- మిగతా2లో



## ఎడిటర్ వ్యూ

# వంట గ్యాస్ సిలిండర్ల కొరత తీరేనా?

మారుమూల పల్లెల నుండి మొదలుకొని పేరు మోసిన పట్టణాల్లో సైతం గ్యాస్ సిలిండర్ల వాడకం విరివిరిగా కొనసాగుతుంది. కానీ ఇప్పుడున్న విపత్కర పరిస్థితుల్లో గ్యాస్ సిలిండర్ల వాడకదారులకు చుక్కలు కనిపిస్తున్నాయి. గ్యాస్ వినియోదారుల అవస్థలు అంత పట్టకుండా ఉండే పరిస్థితులు నేడు దాపరించాయి. ప్రస్తుతం ప్రపంచంలోని కొన్ని ప్రాంతాల్లో యుద్ధాలు జరుగుతుండడమే వంటగ్యాస్ కొరతకు ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. ఈ యుద్ధాల వల్ల గ్యాస్ ఉత్పత్తుల్లో, అంతర్జాతీయ సరఫరా ప్రభావితం అవుతుంది. రష్యా , ఉక్రెయిన్, ఇజ్రాయెల్ వంటి దేశాల నుండి ఖఉ, నాచరల్ గ్యాస్, కొద్దిపాటి పెట్రోలియం ఉత్పత్తుల సరఫరా క్రమంగా తగ్గిపోతుంది. దీనివల్ల విదేశీ మార్కెట్లో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. సరఫరా తగ్గముఖం పట్టడం వల్ల గ్యాస్ సిలిండర్ డిమాండ్‌పై తీవ్రమైన ఒత్తిడి పెరుగుతుంది. భారతదేశంలో ఒఖఉ గ్యాస్ దిగుమతి ఆధారిత వనరుగా ఉంది. తద్వారా కొన్ని దేశాల నుండి ఒఖఉ గ్యాస్ సరఫరా నిలిచిపోయే ఆస్కారం ఉంది. దీనివల్ల ఒఖఉ గ్యాస్ కొరత గణనీయంగా పెరుగుతూ వస్తుంది.
ప్రస్తుతం సామాన్య కుటుంబాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజానీకం గ్యాస్ సిలిండర్ల సరఫరా పూర్తిస్థాయిలో లేక సతమతమవుతున్నారు. వృద్ధులు, నిరాక్షరాస్యులు ఎలా గ్యాస్ బుక్ చేసుకోవడం తెలియని పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. స్థానిక ఒఖఉ డీలర్ల వద్ద నిల్వలు తగ్గడం వల్ల ఫోన్ లేదా ఆన్లైన్ బుకింగ్ ద్వారా గ్యాస్ సిలిండర్లు అందుబాటులోకి రావడం చాలా కష్టంగా మారింది. కొన్ని ప్రాంతాల్లో కనీసం బుక్ కావడం కూడా ఒక సవాలుగా దాపరించింది. టోల్ ఫ్రీ నెంబర్, ఐవిఆర్ఎస్, యాప్, ఇలా ఎన్నో రకాలుగా ఉన్న ప్రత్యామ్నాయాల ద్వారా కూడా ప్రయత్నం చేసినా బుక్ కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. పట్టణ ప్రాంతాల్లో కంటే గ్రామీణ ప్రాంతాల్లో కొరత అధికంగా ఉంది అనడంలో ఆశ్చర్యం లేదు. ఇలాంటి దయనీయమైన పరిస్థితుల్లో చాలామంది ప్రజలు మళ్ళీ పూర్వ కాలపు విధానాల ఏర్పాట్ల వైపు మొగ్గుచూపుతున్నారు. వంట చెరుకు, గోబర్ గ్యాస్, విద్యుత్ వాడకపు సాధనాలను వినియోగిస్తూ వంట చేసుకుంటున్నారు. భవిష్యత్తులో ఒఖఉ మార్కెట్‌పై అనూహ్య ప్రభావాలు సంభవించే అవకాశం లేకపోలేదు. ముఖ్యంగా ఇలానే యుద్ధం కొనసాగితే ధరలు అనియంత్రితంగా పెరిగే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో డీలర్ల వద్ద స్టాక్ తక్కువ ఉండడం వలన గ్యాస్ సిలిండర్ల ధర విషయంలో చేతివాటం చూపిస్తున్నారు. వాణిజ్య కేంద్రాలైన హోటల్, రెస్టారెంట్లు, హాస్టల్స్ యాజమాన్యాలతో కుమ్మక్కై గ్యాస్ సిలిండర్లను వారికి నచ్చిన ధరలతో సరఫరా చేస్తూ గృహ వినియోగదారులకు మొండి చేయి చూపిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇలాంటి సంఘటనలు చాలా చోట్ల జరుగుతున్నాయి. ప్రభుత్వ యంత్రాంగం ఇలాంటి విషయాల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలి. ఎప్పటికప్పుడు డిస్ట్రిబ్యూటర్ల కేంద్రాలను పర్యవేక్షిస్తూ స్టాక్ రికార్డులను పరిశీలించాలి. డిస్ట్రిబ్యూటర్ల కేంద్రాల వద్ద సామాన్య ప్రజలు తమ పనులను వదులుకొని గంటల తరబడి వేచి ఉండి ప్రాధేయపడిన వారికి సరైన సమాధానం చెప్పే నాధుడు కరువయ్యాడు. ప్రభుత్వ అధికారులు వినియోగదారుల పరిస్థితులను వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని కార్యాచరణ చేయాల్సిన అవసరం ఉంది. వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఫిర్యాదు నెంబర్లపై ప్రజలకు అవగాహన కల్పించాలి.

## కాంగ్రెస్ నేతలు రాజకీయ రాబందుల్లా తయారయ్యారు

- మొదటి పేజి తరువాయి

అస్థిరతను ఎదుర్కొంటున్నాయి. డీజిల్, పెట్రోల్, గ్యాస్ సమస్యలతో సతమతమవుతున్నాయి. అయితే, మన విజయవంతమైన విదేశాంగ విధానం, ప్రజల ఐక్యత వల్ల భారత్ ఈ పరిస్థితులను అదుపులో ఉంచగలిగింది" అని ఆయన వివరించారు. చిన్న దేశాల నుంచి అగ్రరాజ్యాల వరకు ఇంధన ధరలు 10 నుంచి 25 శాతం పెరిగాయని, కానీ భారత్ మాత్రం ఆ భారాన్ని ప్రజలపై పడనీయడం లేదని తెలిపారు. ఈ వాస్తవాలను కాంగ్రెస్ చూడలేకపోతోందని మోదీ విమర్శించారు. "దేశానికి ఐక్యత అవసరమైన ఈ సమయంలో కొందరు రాజకీయాలు చేస్తున్నారు. ఇందులో కాంగ్రెస్ ముందుంది. ధైర్యం చెప్పాల్సిన చోట భయాన్ని, వదంతులను వ్యాపింపజేస్తున్నా రు. రాజకీయ రాబందుల్లా దేశంలో గందరగోళం కోసం ఎదురుచూస్తూ, ఎన్నికల లబ్ధి పొందాలని చూస్తున్నారు" అని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. ఇంధన ధరల విషయంలోనూ ప్రజలను క్యూలలో నిలబెట్టి లబ్ధి పొందాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా డీసా ఎయిర్‌బేస్‌ను ప్రారంభించడంపై మోదీ సంతోషం వ్యక్తం చేశారు. "ఈ ఎయిర్‌బేస్ అంతర్జాతీయ సరిహద్దుకు కేవలం 130 కిలోమీటర్ల దూరంలో ఉంది. దేశ భద్రతకు ఇది చాలా కీలకం" అని ఆయన పేర్కొన్నారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఈ ప్రాజెక్టుకు భూసేకరణ జరిగిందని గుర్తుచేశారు. "అప్పుడు ఢిల్లీలో అధికారంలో ఉన్నవారికి గుజరాత్‌పై ఎందుకో ద్వేషం. ఏళ్ల తరబడి ఫైళ్లను తొక్కిపెట్టి ప్రాజెక్టును అడ్డుకున్నారు. మీరు నన్ను ఢిల్లీకి పంపిన తర్వాత ఆ ఫైళ్లను బయటకు తీసి, ఈ ఎయిర్‌బేస్‌ను పూర్తి చేశాను" అని మోదీ తెలిపారు. ఈ ఆలస్యానికి కాంగ్రెస్ వైఖరే కారణమని, దేశ భద్రత విషయంలో వారి ప్రవర్తనను జాతి ఎప్పటికీ క్షమించదని అన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో ప్రపంచ దేశాలు భారత్‌ను ప్రశంసిస్తుంటే, కాంగ్రెస్ నేతలు మాత్రం దేశ ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూశారని మోదీ ఆరోపించారు. భారత్‌కు వ్యతిరేకంగా మాట్లాడే శక్తుల మాదిరిగా కాంగ్రెస్ మాట్లాడుతోందని విమర్శించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో చూపిన ఐక్యతను ఇప్పుడు కూడా ప్రదర్శించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఉత్తర గుజరాత్ అభివృద్ధికి దోహదపడే ఈ ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, దేశీయ, అంతర్జాతీయ సవాళ్లను భారత్ ఎలా ఎదుర్కొంటుందో చెప్పడానికి నిదర్శనమని ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

## ఇది లక్షద్వీప్ కాదు... వైజాగ్!

- మొదటి పేజి తరువాయి

రాష్ట్ర పర్యాటక రంగానికి కొత్త ఊపు తెచ్చే ఈ వీడియో ఇప్పుడు నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ ప్రచార వీడియోలో ఏపీలోని పలు సుందర ప్రదేశాలను దేశంలోని ఇతర ప్రముఖ పర్యాటక కేంద్రాలతో పోల్చి చూపించారు. "ఇది లక్షద్వీప్ కాదు వైజాగ్... సిక్కిం కాదు కైలాసగిరి... సుందర్ బన్స్ కాదు కోరింగ... తమిళనాడు కాదు సింహాచలం... గోవాలోని బాగా బీచ్ కాదు రుషికొండ బీచ్... ఇది కేరళ కాదు కోనసీమ... ఇది ఆంధ్రప్రదేశ్" అంటూ సాగే ఈ వీడియో రాష్ట్రంలోని ప్రకృతి రమణీయతను కళ్లకు కడుతోంది. ఈ వీడియోతో పాటు లోకేశ్ ఒక సందేశాన్ని కూడా పోస్ట్ చేశారు. "పవిత్ర ఆలయాల్లోని మంత్రోచ్ఛారణల నుంచి అంతులేని సముద్ర తీరం వరకు, కాలుష్యానికి దూరంగా ఉన్న కొండల అందాల వరకు ఆంధ్రప్రదేశ్ ఆత్మకు ఓ గొప్ప ప్రయాణం లాంటిది. ఇక్కడ ప్రకృతి, ఆధ్యాత్మికత, అవకాశాలు అన్నీ ఒకేచోట సంగమిస్తాయి. రండి, ఆంధ్రప్రదేశ్ మ్యాజిక్‌ను అనుభూతి చెందండి" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.

# ఏపీలో చేనేతలకు 'పవర్' గిఫ్ట్... నేటి నుంచే!

ఆంధ్రప్రదేశ్‌లోని చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక కానుక అందించింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ పథకం ఏప్రిల్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి రానుంది. దీని కింద చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌లకు (మరమగ్గాలకు) 500 యూనిట్ల వరకు విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేయనున్నారు. విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించి, సంక్షోభంలో ఉన్న చేనేత వృత్తికి అండగా నిలవడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,04,488 చేనేత కుటుంబాలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరనుంది. వీరిలో సుమారు 93,000 చేనేత మగ్గాల కుటుంబాలు, 11,488 పవర్‌లూమ్ కుటుంబాలు ఉన్నాయి. ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం ఏటా సుమారు రూ.150 కోట్లు ఖర్చు చేయనుంది. ఈ రాయితీ ద్వారా ప్రతి చేనేత కార్మికుడి కుటుంబానికి ఏడాదికి రూ.8,640 ఆదా కానుండగా, ఒక్కో పవర్‌లూమ్ యూనిట్‌కు ఏటా రూ.21,600 వరకు ఆర్థిక వెసులుబాటు లభిస్తుంది. ముడిసరుకు, రంగుల అద్దకం, నేత పనులకు విద్యుత్ అత్యవసరం కావడంతో, ఈ ఉచిత సరఫరా వారి ఉత్పత్తి వ్యయాన్ని గణనీయంగా తగ్గించనుంది.
ఉచిత విద్యుత్ పథకంతో పాటు, చేనేత రంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం మరిన్ని కీలక చర్యలు చేపట్టింది. అధికారంలోకి వచ్చిన వెంటనే నేతన్నలకు ఇచ్చే పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచింది. దీంతో పాటు రూ.5 కోట్ల విలువైన త్రిఫ్ట్ ఫండ్ నిధులను సహకార సంఘాలకు విడుదల చేసింది. ఆధునిక యంత్రాల కొనుగోలుపై 90 శాతం రాయితీ, ముడిసరుకులపై 15 శాతం సబ్సిడీ వంటి ప్రోత్సాహకాలను అందిస్తోంది. చిన్న తరహా క్లస్టర్ల అభివృద్ధికి రూ.10.44 కోట్లు కేటాయించింది. అంతేకాకుండా, చేనేత ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు చేర్చేందుకు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఆన్‌లైన్ వేదికలతో మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తోంది. తాజాగా ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయడం ద్వారా చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం మరో ముందడుగు వేసింది.

## ఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత...

ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా కీలక పరిణామం చోటుచేసుకోనుంది. 'ఆంధ్రప్రదేశ్ పునర్విభజన (సవరణ) బిల్లు 2026'ను (ఏప్రిల్ 1) బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ బిల్లు ద్వారా 2014 నాటి ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టానికి సవరణ చేసి, రాష్ట్ర నూతన రాజధానిగా 'అమరావతి' పేరును అధికారికంగా చేర్చనున్నారు. ఈ బిల్లు ద్వారా పునర్విభజన చట్టంలోని సెక్షన్ 5, సబ్–సెక్షన్ (2)కు సవరణ చేయనున్నారు. ప్రస్తుతం ఈ సెక్షన్‌లో ఉన్న... 'రాష్ట్రానికి ఒక కొత్త రాజధాని ఉంటుంది' (and there shall be a new capital) అనే వాక్యం స్థానంలో 'అమరావతి కొత్త రాజధానిగా ఉంటుంది' (and Amaravati shall be the new capital)... అని చేర్చనున్నారు. అంతేకాకుండా, 'అమరావతి' అనే పదంలో ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ూ్రాజ=ణూ) చట్టం, 2014 ప్రకారం నోటిఫై చేసిన రాజధాని నగర ప్రాంతాలు కూడా కలిసి ఉంటాయని ఈ సవరణలో స్పష్టంగా వివరించనున్నారు. ఈ సవరణ జూన్ 2, 2024 నుంచే అమల్లోకి వచ్చినట్లుగా పరిగణించనున్నట్లు బిల్లులో పేర్కొనడం గమనార్హం. రాష్ట్రంలో టీడీపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిని ఏకైక రాజధానిగా నిలబెట్టేందుకు కృషి చేస్తోంది. ఇందులో భాగంగా, మార్చి 28న ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రత్యేక సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదించింది. పునర్విభజన చట్టంలోని సెక్షన్ 5ను సవరించి 'అమరావతి' పేరును అధికారికంగా చేర్చాలని ఆ తీర్మానంలో కేంద్రాన్ని కోరింది. 2022 మార్చి 3న హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లోని సలహా మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లు అసెంబ్లీ తీర్మానంలో పేర్కొన్నారు. అసెంబ్లీలో ఆమోదించిన ఈ తీర్మానాన్ని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు.. రాజ్యసభ ఛైర్మన్, లోక్‌సభ స్పీకర్, కేంద్ర హోంమంత్రి, కేంద్ర హోంశాఖ కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు పంపించారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్రం ఈ బిల్లును తీసుకురానుండడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సవరణ బిల్లుతో ఆంధ్రప్రదేశ్ రాజధాని విషయంలో నెలకొన్న సందిగ్ధతకు చట్టపరంగా తెరపడుతుందని, అమరావతికి తిరుగులేని చట్టబద్ధ హోదా లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

### పవన్ కల్యాణ్ శాఖకు జాతీయ స్థాయిలో అవార్డుల పంట..

## 24వ స్థానం నుంచి అగ్రస్థానానికి ఏపీ

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ జాతీయ స్థాయిలో సత్తా చాటింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వం వహిస్తున్న ఈ శాఖకు ఏకంగా ఐదు జాతీయ పురస్కారాలు లభించాయి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం, సేవల విస్తరణలో కనబరిచిన అత్యుత్తమ పనితీరుకు గానూ కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ ఈ అవార్డులను ప్రకటించింది. వివరాల్లోకి వెళితే... రాష్ట్రీయ గ్రామస్వరాజ్ అభియాన్, జల్ సంచయ్–జన్ భాగీదారి అనే రెండు కీలక విభాగాల్లో ఏపీ దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచింది. మరో విభాగంలో ద్వితీయ స్థానం, ఇంకో రెండు విభాగాల్లో తృతీయ స్థానం దక్కించుకుని మొత్తం ఐదు అవార్డులను కైవసం చేసుకుంది. గ్రామ పంచాయతీలను స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దడం, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని ప్రోత్సహించే రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్‌లో ఏపీ పనితీరు విశేషంగా మెరుగుపడింది. గత ప్రభుత్వ హయాంలో ఇదే విభాగంలో 24వ స్థానంలో ఉన్న రాష్ట్రం, ఇప్పుడు దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం గమనార్హం. అలాగే, తక్కువ ఖర్చుతో వర్షపు నీటిని నిల్వ చేసే పద్ధతులను ప్రోత్సహించే 'జల్ సంచయ్ – జన్ భాగీదారీ' కార్యక్రమంలోనూ ఏపీ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, అటవీ, పర్యావరణం,
సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, తాగునీటి సౌకర్యాలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగానే 'పల్లెపండుగ 1.0', 'పల్లెపండుగ 2.0' వంటి కార్యక్రమాలను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో గ్రామసభలు నిర్వహించి, ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించారు.
గ్రామసభలలో వచ్చిన విజ్ఞప్తుల ఆధారంగా 'పల్లెవెలుగు' కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే శాఖ పనితీరు గణనీయంగా మెరుగుపడి, జాతీయ స్థాయిలో ఈ పురస్కారాలు దక్కడం విశేషం.

## బందరులో ఒక బఫూన్ ఉన్నాడు

రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు. మంగళవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్‌తో పాటు పేర్ని నానిని లక్ష్యంగా చేసుకుని ఆయన తీవ్ర విమర్శలు చేశారు. "బందరులో ఒక బఫూన్ ఉన్నాడు. షాడోలను అడ్డుపెట్టుకుని అక్రమంగా చెరువులు తవ్వించాడు. మడ అడవులను సైతం ఆక్రమించి చెరువులుగా మార్చేశాడు" అని పేర్ని నానిని ఉద్దేశించి కొల్లు రవీంద్ర ఆరోపించారు. అధికారులను బ్లాక్ మెయిల్ చేసి భూములు దోచుకోవడానికి నాని ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంలో ఇలాంటి అక్రమాలకు తావులేదని స్పష్టం చేశారు. తప్పు చేస్తే ఎవరినీ ఉపేక్షించవద్దని ఇప్పటికే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని మంత్రి తెలిపారు.

### క్వాంటం అప్లికేషన్లతో ఆంధ్రప్రదేశ్ కే

# తొలి ప్రయోజనాలు

- మొదటి పేజి తరువాయి

ఇప్పుడు క్వాంటం నిపుణులను తీర్చిదిద్దేందుకు వైసర్, ఐబీఎం వంటి సంస్థల భాగస్వామ్యంతో యువతకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.

**'మేడ్ ఇన్ అమరావతి' క్వాంటం హార్డ్ వేర్ లక్ష్యం**

రాబోయే రెండేళ్లలో 'మేడ్ ఇన్ అమరావతి' బ్రాండ్‌తో క్వాంటం కంప్యూటింగ్ పరికరాలను తయారు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. క్వాంటం హార్డ్ వేర్, క్రయోజనిక్స్, అల్గారిథమ్స్ వంటివాటిని దిగుమతి చేసుకోకుండా, అమరావతి క్వాంటం వ్యాలీలోనే దేశీయంగా ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. 2030 నాటికి ప్రపంచంలోని 5 గ్లోబల్ క్వాంటం హబ్స్‌లో ఒకటిగా ఏపీని తీర్చిదిద్దాలని, ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, హార్డ్ వేర్ ఎకోసిస్టంను ఏక్యూవీలో ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న 8 టవర్లలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌తో పాటు స్టార్టప్‌లు, పరిశోధనలకు అవకాశం కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఈ ప్రణాళికలో భాగంగా, దేశంలోనే తొలి ఓపెన్ క్వాంటం కంప్యూటర్‌ను ఏప్రిల్ 14వ తేదీన అమరావతిలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు క్యూబిట్ ఫోర్స్ సంస్థ డైరెక్టర్ వెంకట్ సుబ్రమణ్యన్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ సతీష్ కుమార్ ఈ సమావేశంలో ముఖ్యమంత్రికి తెలిపారు. విద్యార్థులు, పరిశోధకులు టెస్టింగ్ కోసం ఈ కంప్యూటర్ అందుబాటులో ఉంటుందని వారు వివరించారు.
క్వాంటం టెక్నాలజీతో అమరావతి భవిష్యత్ నగరంగా, అత్యుత్తమ నివాసయోగ్య నగరంగా మారుతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ బృహత్తర లక్ష్య సాధనకు అవసరమైన సాంకేతికత, భాగస్వామ్యం అందించాలని జాతీయ క్వాంటం మిషన్‌ను ఆయన కోరారు.

## తెలంగాణలో ఐదు రోజుల పాటు వర్షాలు

తెలంగాణ రాష్ట్రంలో ఐదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈరోజు, రేపు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈరోజు, రేపు పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఆదిలాబాద్, అసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. రేపు కామారెడ్డి, సంగారెడ్డి,ం
మెదక్, వికారాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్ నగరంలో ఆకాశం మేఘావృతమై ఈరోజు, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశముందని వెల్లడించింది.

## అమెరికా సాయం చేయదు.. మీ ఆయిల్ మీరే తెచ్చుకోండి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మిత్రదేశాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇరాన్‌పై సైనిక చర్యలో అమెరికాకు సహకరించని దేశాలు, తమకు కావాల్సిన చమురును తామే తెచ్చుకోవాలని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ఒక పోస్ట్ పెట్టారు. "ఇరాన్‌ను దెబ్బతీసే చర్యల్లో పాల్గొనడానికి నిరాకరించిన యునైటెడ్ కింగ్‌డమ్ వంటి దేశాలకు నాదొక సూచన. మీకు రెండు మార్గాలున్నాయి. ఒకటి, మా దగ్గర పుష్కలంగా ఉన్న చమురును కొనుగోలు చేయండి. రెండు, కాస్త ధైర్యం తెచ్చుకుని హర్మూజ్ జలసంధికి వెళ్లి, మీకు కావాల్సిన చమురును మీరే తెచ్చుకోండి" అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అంతేగాక మిత్రదేశాలు ఇకపై తమ కోసం తాము పోరాడటం నేర్చుకోవాలని హితవు పలికారు. "అమెరికా మీకు సాయం చేయడానికి రాదు. మాకు అవసరమైనప్పుడు మీరు ఎలాగైతే దూరంగా ఉన్నారో, మేమూ అలాగే ఉంటాం. ఇరాన్‌ను మేము ఇప్పటికే దెబ్బతీశాం. కష్టమైన పని పూర్తయింది. ఇక వెళ్లి మీ చమురును మీరే తెచ్చుకోండి" అని ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికా, ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించి నెల రోజులు దాటినా, ఇరాన్ ఇప్పటికీ హర్మూజ్ జలసంధిపై తన పట్టును కొనసాగిస్తోంది. ప్రపంచంలోని ఐదో వంతు చమురు రవాణా ఈ జలసంధి గుండానే జరుగుతుంది. ఇరాన్ దిగ్బంధనం కారణంగా అంతర్జాతీయంగా చమురు ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇది ప్రపంచ స్టాక్ మార్కెట్లను కుదిపేయడంతో పాటు అనేక నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు కారణమైంది.

## నేటి నుంచి తెలంగాణలో చికెన్ దుకాణాలు బంద్..

తెలంగాణ రాష్ట్రంలో రేపటి నుంచి చికెన్ దుకాణాలు బంద్ కానున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్‌లు పెంచే వరకు నిరవధిక బంద్ పాటిస్తామని చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. గతంలో కంటే మార్జిన్ ఇప్పుడు తక్కువగా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పౌల్ట్రీ వాళు రిటైల్ దుకాణాలకు కిలోకు రూ.26 మార్జిన్ ఇచ్చేవారని, గత ఇరవై ఏళుగా ఇదే మార్జిన్ ఇస్తున్నారని, ఇటీవల ఈ మార్జిన్ రూ.16కు తగ్గించారని దుకాణ యజమానులు ఆందోళన వ్యక్తం చేశారు. కేజీ చికెన్ మార్జిన్ రూ.30 ఇవ్వాలని ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. అందుకే మార్జిన్ పెంచే వరకు నిరవధిక బంద్‌కు పిలుపునిస్తున్నట్లు తెలిపింది. ప్రస్తుతం చికెన్ విక్రయాలపై వస్తున్న లాభాలు తక్కువగా ఉండటంతో షాపులు నిర్వహించడం కష్టంగా మారినట్లు అసోసియేషన్ నాయకులు చెబుతున్నారు. తక్కువ మార్జిన్ వల్ల వ్యాపారుల జీవనోపాధి సవాల్‌గా మారిందని అంటున్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరసన కొనసాగుతుందని తెలిపారు.

## మా పంటలు ఎండిపోతుంటే అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తారా?


శ్రీశైలం జలాశయంలో నీటి నిల్వలు తగ్గినా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు ధ్వజమెత్తారు. తెలంగాణలోని ఖమ్మం, నల్గొండ, పాలమూరు జిల్లాల్లో సాగునీరు అందక పంటలు ఎండిపోతుంటే మీరు విద్యుత్ ఉత్పత్తి ఎలా చేస్తారని ఏపీ సర్కారును ప్రశ్నించారు. ఏపీ ప్రభుత్వం కనీసం తాగడానికి కూడా నీళ్లు లేకుండా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. జలాశయంలో నీటి మట్టం తక్కువగా ఉన్నప్పుడు విద్యుత్ ఉత్పత్తి నిలిపివేయాలనే స్పష్టమైన నిబంధనలు ఉన్నాయని జూపల్లి గుర్తు చేశారు. "ఉమ్మడి రాష్ట్రంలో 2012లో కూడా ఇలాగే అక్రమంగా నీటిని తరలించుకుపోయారు. నాడు మేము ధర్నా చేసి, హైకోర్టును ఆశ్రయిస్తే కోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఇప్పుడు మళ్ళీ అదే పంథాను ఏపీ ప్రభుత్వం అనుసరిస్తోంది" అని ఆయన విమర్శించారు. శ్రీశైలం ప్రాజెక్టులో తెలంగాణకు 64 శాతం వాటా ఉందని, రైతుల హక్కులను కాలరాస్తే ఊరుకోబోమని జూపల్లి హెచ్చరించారు. "నీటి కేటాయింపులపై స్పష్టమైన జీవోలు ఉన్నాయి. సమాచారం అందలేదని చెప్పడానికి మీరేమైనా చదువురాని వాళ్లా?" అని ఆయన ఏపీ పాలకులను సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేసిందని, ఏపీ కూడా చట్టప్రకారం నడుచుకోవాలని హితవు పలికారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రీశైలంలో నీటి దోపిడీని పట్టించుకోకపోవడం వల్లే, ఏపీ ప్రభుత్వం ఇప్పుడు అలుసుగా తీసుకుంటోందని జూపల్లి ధ్వజమెత్తారు. ఇప్పటికైనా అక్రమంగా నీటిని తరలించడం ఆపకపోతే.. రైతాంగం, ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ సమష్టిగా పోరాటం చేసి తమ హక్కులను కాపాడుకుంటామని ఆయన గట్టి వార్నింగ్ ఇచ్చారు. నీటి వాటాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని మంత్రి స్పష్టం చేశారు.

## ఒక్కడు... 27 బైకులు చోరీ చేశాడు!

- మొదటి పేజి తరువాయి

గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.
వివరాల్లోకి వెళితే, సోమవారం మధ్యాహ్నం ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు తన సిబ్బందితో కలిసి మామిడిపాలెం సెంటర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా, కొత్తపట్నం మండలం పాదర్తి గ్రామానికి చెందిన అద్దేటి ఏడుకొండలు (35) అనే వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడు. అతడిని ఆపి తనిఖీ చేయగా, దొంగిలించిన బైక్‌తో పాటు 1.175 కిలోల గంజాయి లభించింది. దీంతో అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు నిజాలు బయటపడ్డాయి. చెడు వ్యసనాలకు డబ్బు అవసరం కావడంతో బైక్ దొంగతనాలను వృత్తిగా ఎంచుకున్నట్లు ఏడుకొండలు అంగీకరించాడు. ఒంగోలు, మద్దిపాడు, అద్దంకి, వినుకొండ, గుంటూరు, నరసరావుపేట, జి.కొండూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 27 బైకులు దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. అతని సమాచారం మేరకు పోలీసులు ఆయా బైకులను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.12 వేలు ఉంటుందని అధికారులు తెలిపారు. నిందితుడిపై గతంలోనూ ఒంగోలు, గుంటూరులో పలు దొంగతనం కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన ఒంగోలు డీఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, సీఐ నాగరాజుతో పాటు ప్రత్యేక బృందంలోని సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి, పక్కా ప్రణాళికతో నిందితుడిని పట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

## హాఫ్ సారీ కార్యక్రమంలో సిరమ్మ పాల్గొనడం గీతికకు ఆశీస్సులు



**పద్మనాభం, పెన్ పవర్, మార్చి 31 :**భీమిలి నియోజకవర్గం పద్మనాభం మండలం రేవుడి పంచాయతీ బర్లపేట గ్రామంలో జరిగిన హాఫ్ సారీ, రజస్వల కార్యక్రమం ఆనందోత్సాహా లతో జరిగింది. సీర సూర్యనారాయణ, రామల క్ష్మి దంపతుల కుమార్తె చి.వి. గీతిక రజస్వల కా ర్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నా రు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్పర్సన్, వైఎస్సార్సీపీ జిల్లా అధ్య క్షులు మరియు భీమిలి నియోజకవర్గ సమ న్వయకర్త మజ్జి శ్రీనివాసరావు చిన్న శ్రీను కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ హాజరయ్యారు. ఆమె గీతికకు ఆశీస్సు లు తెలియజేసి చీర, రవిక, పసుపు, కుంకుమ లను అందజేశారు.

ఈ వేడుకలో పద్మనాభం మండలం పార్టీ అధ్య క్షుడు కోరాడ లక్ష్మణ, స్థానిక ప్రజాప్రతిని ధులు, ముఖ్య నాయకులు, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపా ధ్యక్షుడు తోటవాసు, సభ్యులు మరియు గ్రామ స్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా




## జిల్లా కలెక్టర్ గా హరేంధిర ప్రసాద్ సేవలు అభినందనీయం



**విశాఖ, మార్చి 31:(పెన్ పవర్)** జిల్లా కలెక్టర్గా ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అందించిన సేవలు అభినందనీయమని జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. ఆయనను దుశ్శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజు పాల్గొన్నారు.

గత 20 నెలల కాలంలో ప్రజలకు అనేక విధాలుగా ఉత్తమ సేవలు అందించిన హరేంధిర ప్రసాద్ పరిపాలనలో ప్రత్యేక ముద్ర వేశారని మంత్రి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించి, సహనంతో శాంతియుత వాతావరణంలో అందరి ప్రశంసలు పొందారని అన్నారు.

ప్రపంచ స్థాయి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం ద్వారా జిల్లాకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని, ప్రజల పట్ల గౌరవం, బాధ్యతతో విధులు నిర్వహించారని కొనియాడారు.

ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ, హరేంధిర ప్రసాద్ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచే కలెక్టర్గా గుర్తింపు పొందారని తెలిపారు.


ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, ఎమ్మెల్యేలు గణబాబు, రామకృష్ణ బాబు, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్ తదితరులు పాల్గొని కలెక్టర్ సేవలను ప్రశంసించారు.

ఇంతకుముందు పలువురు మాట్లాడుతూ, నేమ్బోర్డుపై ఎంతమంది కలెక్టర్ల పేర్లు ఉన్నా ప్రజల హృదయాల్లో మాత్రం హరేంధిర ప్రసాద్ పేరు నిలిచిపోతుందని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాల నిర్వహణలో ఆయన ప్రత్యేక ప్రతిభ కనబరిచారని, బృందస్ఫూర్తితో సమర్థవంతమైన పాలన అందించారని అభినందించారు.

చివరగా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ, తన విధి నిర్వహణలో ప్రభుత్వం, ఇన్చార్జి మంత్రి, ప్రజా ప్రతినిధులు మరియు అధికారుల సంపూర్ణ సహకారం అందిందని తెలిపారు. అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## పదవి ముగిసినా ప్రజా సేవ కొనసాగించండి






- చిన్నశ్రీను పిలుపు
- భీమిలిలో సర్పంచ్లకు ఘన సత్కారం
- వైసీపీ ఆధ్వర్యంలో ఆత్మీయ కార్యక్రమం

**భీమిలి, పెన్ పవర్, మార్చి 31:**సర్పంచ్ పదవీకాలం ముగిసినా ప్రజా సేవను కొనసాగించాలని భీమిలి వైసీపీ సమన్వయకర్త, ఉమ్మడి విజయనగరం జిల్లా జెడ్పీ చైర్పర్సన్, జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు చిన్నశ్రీ ను పిలుపునిచ్చారు. ప్రజలకు చేరువగా ఉంటూ గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉండాలని ఆయన సూచించారు. భీమిలి నియోజకవర్గ వైఎస్సా ర్సీపీ ఆధ్వర్యంలో ఆనందపురంలో ఐదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న ఆనందపురం, భీమిలి, పద్మనాభం మండలాల సర్పంచ్లకు మంగళవారం ఘనంగా సత్కారం నిర్వహించా రు. చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి చిన్న శ్రీను ముఖ్య అతిథిగా హాజరై సర్పంచ్లను సన్మానించారు. ఈ సందర్భంగా చిన్నశ్రీను మాట్లాడుతూ, వైసీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మార్గదర్శకత్వంలో పనిచేసిన సర్పంచ్ల సేవలను గుర్తించడం ఆనందదాయకమన్నారు. కరోనా కారణంగా స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యమైనప్పటికీ, వైసీపీ ప్రభుత్వంలో మూ డు సంవత్సరాలు సర్పంచ్లు మంచి పరిపాలన అందించారని ప్రశంసించారు. గత రెండేళ్లుగా కూటమి ప్రభుత్వ సహకారం లేకపోవడంతో సర్పంచ్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, గ్రామాల్లో సమస్యలు పెరిగాయని విమర్శించా రు. అయినప్పటికీ ప్రజల పక్షాన నిలబడి సేవ లందించిన స్థానిక ప్రజాప్రతినిధులను అభినం దించారు. అధికారం లేకపోయినా నైరాశ్యం చెందకుండా ప్రజల మధ్య ఉండాలని, రాబోయే రోజుల్లో వైసీపీ తిరిగి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యమవుతున్న నేపథ్యంలో, మళ్లీ ఎన్నికలు జరిగే వరకు సర్పంచ్ హోదాలోనే ప్రజలకు సేవలందించాలని సూచించారు. సిరమ్మ మాట్లాడుతూ, వైసీపీ పాలనలో గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామ స్వరాజ్యా నికి ప్రాధాన్యం పెరిగిందని తెలిపారు. సర్పం చ్లు తమ ప్రభావాన్ని కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయాలని కోరారు. అందరూ కలిసికట్టుగా కృషి చేసి జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ తీసుకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తైనాల విజ య్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీ ప్రతినిధులు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, జీవీ ఎంసీ వార్డ్ అధ్యక్షులు, మహిళా విభాగ నాయ కులు, పార్టీ కార్యకర్తలు, చిన్నశ్రీను సోల్జర్స్ సభ్యులు మరియు సర్పంచ్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## అంగన్వాడీ పోస్టులు ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల



**ముంచంగిపుట్టు మండల సిడిపిఓ యు విమల కుమారి.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 31.**అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలంలో అంగన్వాడి పోస్టుల ఖాళీల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు మండల సిడిపిఓ యు విమల కుమారి తెలిపారు. మంగళవారం ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. అంగన్వాడి సహాయకురాలు 3( పీఎం జన్మన్ స్కీమ్), అంగన్వాడి కార్యకర్తలు పోస్టులు 2, అంగన్వాడి సహాయకురాలు 33 పోస్టులు ఎస్టీ అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆమె తెలిపారు. అర్హులైన అభ్యర్థులు 01- 04- 2026 నుండి 15-04-2026 సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పోస్టుల వివరాలు ప్రకారం.. అంగన్వాడి సహాయకురాలు (పీఎం జన్మన్ స్కీమ్) 1) గోడిపుట్ 2, ఎం బాదిపుట్ 3) మోజుగూడ. అదేవిధంగా అంగన్వాడి కార్యకర్తలు పోస్టులు వివరాలు.. 1)జోడిగుమ్మ, 2) పట్నాపడాలపుట్టు. అంగన్వాడి సహాయకురాలు పోస్టుల వివరాలు: అత్తికల్లు, జబడ, మినుములు పుట్టు, బలడా, వరుకుగుమ్మి, సోలగంపుట్టు, పిల్ల గండువా, తాంగుల, జి సిరగంపుట్, గరం, కొజిరిగూడ, దాసరి పుట్, లబడపుట్, అల బీరు, ఆసరడ, వల్లయి వీరు, కుజ బంగి, మురళిపుట్, సరియాపల్లి, వందనపల్లి, డి కుమ్మడ, పొర్లు బంద, గతు మలడ, గలగండ, తోట పుట్, దమకులాడి, కే కొత్తూరు, గిద్దులపుట్టు, సిరిగంపుట్, తుమిడిపుట్, గుర్రాల బాయాలు. అదేవిధంగా మెయిన్ అంగన్వాడి సహాయకురాలు పోస్టుల వివరాలు: 1) సేబుగూడ, 2) పట్నపడాలపుట్టుగా సిడిపిఓ పేర్కొన్నారు. అభ్యర్థులు పదవ తరగతి పాస్ అయ్యి ఉండాలని, అభ్యర్థులు స్థానికులై వివాహం చేసుకునీ ఉండాలన్నారు. అభ్యర్థులు 1- 7 - 2026 నాటికి 21 సంవత్సరములు నిండి 35 సంవత్సరాల లోపు ఉండవలెనని, అర్హత కలిగి 21 సంవత్సరంలో నిండిన అభ్యర్థులు లేనప్పుడు 18 సంవత్సరములు నిండిన అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించబడుతుందనీ సిడిపివో తెలిపారు.

## పూర్తిగా దగ్ధమైన ద్విచక్ర వాహనం.



**గుమ్మలక్ష్మీపురం మార్చి 31 పెన్ పవర్.**మండలం లో గల జిసిసి పెట్రోల్ బంక్ సమీపంలో మంగళవారం రాత్రి ద్విచక్ర వాహనం దగ్ధమైన సంఘటన చోటుచేసుకుంది.ఓ బైకు మెకానిక్ సెంటర్లో వాహనానికి బ్యాటరీ మార్చుతున్న సమయంలో షార్ట్ సర్క్యూట్ అయ్యి మంటలు చెలరేగిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు ఇచ్చిన సమాచారం వెంటనే మెకానిక్ ద్విచక్ర వాహనంనాని బయటకు తీసుకొని రాగా పెట్రోల్ బంకు సిబ్బంది ఆ సంఘటన గమనించి మంటలను అదుపు చేసారన్నారు. అప్పటికే ద్విచక్ర వాహనం పూర్తిగా క్షణాల్లోనే మంటలు చాలా రేగింది.స్థానికులు సమీప ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగా ఫైర్ ఇంజన్ వచ్చేసరికి ద్విచక్ర వాహనం పూర్తిగా కాలిపోయి బూడిదయ్యింది.ఈ సంఘటన అంతా రోడ్డుపైన జరగడంతో అమార్గంలో ప్రయాణించే వాహనాలన్నీ నిలిచిపోయి కాసేపు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని భోజనం చేసిన మంత్రి కొండపల్లి

- విద్యార్థులతో మమేకమై స్ఫూర్తిదాయకంగా నిలిచిన శ్రీనివాస్
- లొట్లపల్లి జెడ్పీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి

**విజయనగరం టౌన్, పెన్ పవర్, మార్చ్ 31 :** మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్ఫూర్తిదాయకంగా వ్యవహరించారు. విద్యార్థులతో కలిసి నేలపైనే కూర్చొని భోజనం చేయడం ద్వారా తన నిరాడంబరతను చాటుకున్నారు. వారితో మమేకమై ఉత్సాహాన్ని నింపారు. జామి మండలం లొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత శాఖామాత్యులు కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ఎంతో ఆప్యాయంగా మమేకమై, వారి చదువుల పురోగతి గురించి ఆరా తీశారు. ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలన్నారు. కష్టపడే వారికి విజయం తప్పక సిద్ధిస్తుందని అన్నారు. బాగా చదువుకోవడం ద్వారానే జీవితంలో గొప్ప అభివృద్ధిని సాధించగలరని ఆయన స్పష్టం చేశారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించిన మంత్రి, స్వయంగా విద్యార్థులకు వడ్డన చేశారు. తన హోదాను పక్కనపెట్టి, సామాన్యుడిలా విద్యార్థులతో కలిసి నేలపైనే కూర్చుని భోజనం చేయడం అక్కడి వారిని విశేషంగా ఆకట్టుకుంది. భోజనం తర్వాత కాసేపు విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఒక మంత్రి హోదాలో ఉండి కూడా విద్యార్థులతో ఇంత నిరాడంబరంగా గడపడం అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచింది.




## సంకాడలో గ్రామ ఆరోగ్య అవగాహన కార్యక్రమం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 31:** గ్రామ ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించేందుకు సంకాడ సచివాలయంలో మంగళవారం ఉదయం గ్రామ ఆరోగ్య, పరిశుభ్రత మరియు పోషణ కమిటీ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ప్రారంభమైంది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత మరియు పరిసరాల శుభ్రత, పోషకాహారం ప్రాముఖ్యతతో పాటు ప్రభుత్వ ఆరోగ్య సేవల వినియోగంపై అవగాహన కల్పించారు. గ్రామ స్థాయిలో ఆరోగ్యాభివృద్ధికి గ్రామ ఆరోగ్య, పరిశుభ్రత మరియు పోషణ కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేశగిరి నాగులమ్మ, జనసేన పార్టీ అధ్యక్షుడు ఊలం ఈశ్వర్ రావు, పిసా ఉపాధ్యక్షుడు లోచల భీమరాజు, గ్రామ ఆరోగ్య కమిటీ ప్రత్యేక అధికారి తేజ పాల్గొన్నారు. ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు వార్డు సభ్యులు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు మంచి స్పందన తెలిపారు.

## జీకే వీధి హెచ్‌పీ పెట్రోల్ బంక్‌లో ఇంధన విక్రయాలు పునఃప్రారంభం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 31:**జీకే వీధి మండల కేంద్రంలో గిరిజన సహకార సంస్థ ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హెచ్‌పీ పెట్రోల్ బంక్‌లో ఇంధన విక్రయాలు మంగళవారం నుంచి పునఃప్రారంభమయ్యాయి. గత ఐదు రోజులుగా ఇంధన కొరత కారణంగా ఈ బంక్‌లో విక్రయాలు పూర్తిగా నిలిచిపోయాయి.ఇంధన సరఫరా నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే సంబంధిత అధికారులు ముందస్తుగా నిధులను హెచ్‌పీ సంస్థకు చెల్లించడంతో ఇంధనం సరఫరా తిరిగి ప్రారంభమైంది. దీంతో బంక్ కార్యకలాపాలు మళ్లీ సాధారణ స్థితికి వచ్చాయి.ఈ సందర్భంగా బంక్ సూపర్వైజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, "అధికారుల చర్యలతో మంగళవారం నుంచి ఇంధన విక్రయాలు తిరిగి ప్రారంభించాం" అని తెలిపారు.

## పవర్ లిఫ్టింగ్ లో చీపురుపల్లి వాసుల ప్రతిభ..




**చీపురుపల్లి పెన్ పవర్ మార్చి 31..** చీపురుపల్లిలో ఏర్పాటుచేసిన రెప్ఎక్స్ట్రీమ్ ఫిట్నెస్ సెంటర్ ద్వారా ఇటీవల గాజువాక రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన పోటీలలో పలువురు క్రీడాకారులు వారి సత్తాను చాటుకున్నారు. విశాఖపట్నం లో జరిగిన డెడ్‌లిఫ్ట్ ఛాంపియన్‌షిప్‌లో వరుసగా విజయాలు సాధించారు.సర్టిఫైడ్ ట్రైనర్ వై. వి. ప్రసాద్ మాస్టర్ కేటగిరీ -- 74 కేజీలు డెడ్‌లిఫ్ట్: 155 కేజీలు గోల్డ్ మెడల్ సాధించారు. అదేవిధంగాటి. ఓంకార్ జూనియర్ కేటగిరీ -- 59 కేజీలు డెడ్‌లిఫ్ట్: 170 కేజీలు సిల్వర్ మెడల్ సాధించారు. అంతేకాకుండా
ఆర్. రమణి ప్రియా సీనియర్ కేటగిరీ -- 74 కేజీలు)
డెడ్‌లిఫ్ట్: 115 కేజీలు కి గను సిల్వర్ మెడల్ సాధించారు. అంతేకాకుండా కె. విజయ శ్రీ సీనియర్ కేటగిరీ -- 63 కేజీలు విభాగంలోడెడ్‌లిఫ్ట్: 100 కేజీలు బరువులు నెత్తి సిల్వర్ మెడల్ సాధించడం పలు అభినందిస్తున్నారు. శక్తి, క్రమశిక్షణ, పట్టుదల ప్రధాన లక్ష్యంగా కృషి జరుగుతున్నామని ఈ సందర్భంగా కోచ్ వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు పాల్గొని విజయం సాధించిన వారిని అభినందించారు.

## పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 31:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో ఏప్రిల్ 6న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు పి వి ఎన్ మాధవ్, జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ఏర్పాట్లు చేపడుతున్నట్లు మండల బిజెపి అధ్యక్షులు కాకూరు శేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రతి కార్యకర్త తమ ఇళ్లపై, పంచాయతీ పరిధిలో మరియు మండల కేంద్రంలో పార్టీ జెండాను ఎగరవేయాలని కోరారు.పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తలు, నాయకుల కృషి వల్లే పట్టణాలు, పల్లెల్లో అభివృద్ధి సాధ్యమైందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు అందుతున్నాయని పేర్కొన్నారు. "మన ఊరు--మన జెండా" కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి గిరిజన మోర్చా క్రియాశీలక సభ్యుడు ఎం..రామ్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# చీపురుపల్లి పట్టణం లో సామాజిక భవనం (యస్. సి) ప్రారంభోత్సవం



**చీపురుపల్లి పెన్ పవర్ మార్చి 31.** ఈరోజు చీపురుపల్లి పట్టణం పోలీస్ స్టేషన్ ఎదురుగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జిశ్రీనివాసరావు గారు, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష గారి నిధులతో (సుమారు 15 లక్షలు )తో సామజిక భవనం (యస్. సి) నిర్మించడం జరిగింది, ఆ భవనాన్ని చీపురుపల్లి ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ,జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష,వైస్ ఎంపీపీ పతివాడ లక్ష్మి, సర్పంచ్ మంగళగిరి సుధారాణితో కలిసి ప్రారంభించారు,ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా జిల్లా వైస్సార్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇప్పిలి అనంతం,జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు,మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు,నియోజకవర్గం వైస్సార్ పార్టీ యూత్ అధ్యక్షులు బెల్లాన వంశీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు నుంచి ఈ సామజిక భవనం అసంపూర్తిగా ఉండిపోయింది అని దీన్ని యస్. సి.పెద్దలు స్థానిక జడ్పీటీసీ, ఎంపీపీ ఆధ్వర్యంలో జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు గారి దృష్టికి తీసుకొని వెళ్లి జడ్పీ గ్రాంట్ సుమారు 15 లక్షలతో సామజికభావనం నిర్మాణం పూర్తి చేసి ఈ రోజు ప్రారంభించడం జరిగింది అని, అలాగే స్థానిక ఎంపీపీ ఈ భవనానికి బోర్, మోటారు కూడా మంజూరు చేసారు అని అన్నారు, చీపుమండలంలో వున్న పేద బడుగు బలహీన వర్గాలవారికి ఇది శు భాకార్యలకు, మీటింగ్స్ కు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పలురు వక్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ఎంపీటీసీ కోరుకొండ దాలయ్య, వార్డు మెంబర్ కుప్పా రాంబాయి, సూరు దుర్గారావు, కర్రోతు రమణ, రౌతు పైడిరాజు, మిరియాల కనకరత్నం, బోసు, పాండ్రానికి వాసు, గవిడి సురేష్, ప్రభాత్ కుమార్, చంద్రశేఖర్ గుప్తా, దళిత నాయకులు గంటాన అప్పారావు, అడ్డూరి కృష్ణ, సిమ్మల అప్పన్న, భవిరి రవిశంకర్ మిరియాల కృష్ణారావు, పలువురు దళిత నాయకులు స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ నెలకు జిల్లాలో 49.42 లక్షల పని దినాలు



-డ్వామా పిడి శారద దేవి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విజయనగరం. మార్చి 31**: రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ నెలలో జిల్లాలో 49.42 లక్షల పని దినాలను సృష్టించేందుకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్ శారదా దేవి తెలిపారు.

ప్రతి మండలానికి సుమారు 2 లక్షల పని దినాలు కేటాయించబడినట్లు పేర్కొంటూ, ఆయా పంచాయతీలలో డిమాండ్‌కు అనుగుణంగా పనుల షెల్ఫ్‌ను సిద్ధం చేసుకోవాలని సూచించారు.

ఏప్రిల్ 1 నుండి జిల్లాలోని అన్ని పంచాయతీలలో పని అడిగిన ప్రతి వేతనదారునికి పూర్తి స్థాయిలో ఉపాధి కల్పించేందుకు ఉపాధి సిబ్బంది మరియు కార్యక్రమ అధికారులు తగిన ప్రణాళికలు రూపొందించాల్సిందిగా ఆదేశించడం జరిగిందని తెలిపారు.

పని దినాల లక్ష్యాలను సాధించేందుకు కమ్యూనిటీ వర్క్స్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని పనులకు ఎన్.ఎం.ఎం.ఎస్ ద్వారా హాజరు నమోదు చేయాలని, మేట్‌ల రిజిస్ట్రేషన్‌ను పూర్తిగా మ్యాపింగ్ చేయాలని సూచించారు.

ప్రస్తుత ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కార్మికులు ఉదయం 5.30 గంటలకు హాజరై 10.00 గంటలకు పనులు ముగించాలి, అలాగే సాయంత్రం 4.00 నుండి 6.30 గంటల వరకు వాతావరణం అనుకూలంగా ఉన్నపుడు పనులు కొనసాగించాలని తెలిపారు.

పని ప్రదేశాలలో అవసరమైన పనిముట్లు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని, 10 మందికి కనీసం 3 గునపాలు, 3 పారలు, 4 మట్టి తట్టలు ఉండేలా చూడాలని చెప్పారు. త్రాగునీరు మట్టి కుండలలో ఉంచడం ద్వారా ప్లాస్టిక్ రహిత వాతావరణాన్ని పాటించాలని సూచించారు.

అదేవిధంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సహకారంతో ఓఆర్ఎస్, అయోడిన్, కాటన్ బ్యాండేజ్ వంటి మెడికల్ కిట్‌ను పని ప్రదేశంలో ఉంచాలని, సహజ నీడ ఏర్పాటుకు చలువ పందిరులు ఏర్పాటు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్‌లకు సూచించారు.

పని నిర్వహణలో సమయపాలన, పారదర్శకత పాటిస్తూ అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు శారదా దేవి కోరారు.

# 45 రెగ్యులర్ అంగన్వాడి ఆయాలు, 2 పీఎం జన్మన్ అంగన్వాడి ఆయాల నియామకం కొరకు నోటిఫికేషన్.

✸ చింతపల్లి సిడిపిఓ సిహెచ్ శ్రీదేవి.



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 31.** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ చింతపల్లి కార్యాలయ పరిధిలోని మినీ నుండి మెయిన్ అయిన అంగన్వాడీ కార్యకర్తల స్థానంలో అంగన్వాడీ ఆయాలనియామాకురం కొరకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని సిడిపిఓ సిహెచ్ శ్రీదేవి తెలిపారు. మంగళవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పిఎం జన్మన్ అంగన్వాడి ఆయాల కొరకు 2 ఖాళీలు, రెగ్యులర్ ఆయాల కొరకు 45 ఖాళీల భర్తీ చేయుటకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఖాళీల వివరాలను అందించారు. పీఎం జన్మన్ అంగన్వాడి ఆయాలు చింతపల్లి పంచాయతీ చాడిపేట, రాళ్ల గడ్డ పంచాయతీ రాళ్లగడ్డ కొత్తూరులో మొత్తం రెండు కేంద్రాలకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే బలపం జోహార్, బాసింగి కొత్తూరు, భీముని షట్రు, బెన్నవరం కొత్తవలస, బొడ్డపాట్టు, బోనకాలమామిడి, బయలు కించంగి రోడ్డు వీధి, చిలకల మామిడి, చిన్నయ్యపాలెం, చిన్న కొత్తపాలెం, దోమల గొంది, గాది గొయ్యి, గానుగులు, గుత్తుంపాకలు, గుంచు వీధి, జంగం పాడు, కరకపల్లి, కిమిలిసింగి, కొత్త బంధ, కోట్ల గారు, కుదుపు సింగి, లబ్బంగి కొత్త వీధి, లంబసింగి జంక్షన్, లమడంపల్లి, మాడెంబంధ, మామిడి మనుగరువు, పాలమామిడి, పారికలు, పెద్ద అంతర్ల, రాకోట, రాళ్ల గడ్డ, రింగుడు మెట్ట, రోలంగి, రౌతు పాయలు, సమగిరి ఎర్రవరం, సత్యవరం, శీకాయి బంధ, తెప్పల మామిడి, తెరపల్లి, తోటరాజు బంధ, తూరు బొంగులు, తుర్తుంపాడు, ఉసిరి పుట్టు, వంతమామిడి, కొలపరి గ్రామాలలో రెగ్యులర్ అంగన్వాడి ఆయాల కొరకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. పోస్టుల భర్తీల ప్రక్రియలు భాగంగా అదే ఊరి కి చెందిన కోడలై ఉండాలని పదవ తరగతి ఉత్తీర్ణత అయిన వారు దరఖాస్తు అర్హులు అన్నారు. పదవ తరగతి పాసైన అభ్యర్థులు లేని పక్షంలో పదవ తరగతి కంటే ఎక్కువ తరగతి పాసైన అభ్యర్థుల యొక్క దరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందన్నారు. సంబంధిత గ్రామాల నుండి అర్హులైన అభ్యర్థుల కొరకు దండోరా వేయించడం జరుగుతుందన్నారు.01.04.26 నుండి 15.04.26 వరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం చింతపల్లి నందు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# కుమ్మరపెల్లిలో ఘనంగా ఇటుకల పండగ





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 31:** జీకే వీధి మండలం సంకాడ పంచాయతీ పరిధిలోని కుమ్మరపెల్లి గ్రామంలో ఇటుకల పండగను గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం పండుగ వాతావరణంతో కళకళలాడింది. గ్రామస్తుల ఆహ్వానం మేరకు పలువురు నాయకులు, ప్రముఖులు హాజరై వేడుకల్లో పాల్గొన్నారు.జనసేన పార్టీ నాయకుడు ఊలం ఈశ్వర్ రావు కార్యక్రమానికి విచ్చేసి గ్రామస్తులతో కలిసి పండగను ఆనందంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణపై ఆయన అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు వంతల గురు, వంతల బుజ్జిబాబు, కొర్ర చిన్నయ్య, కొర్ర పరమేశ్వరరావు, వంతల రామారావు, పాంగి చిరంజీవి, వంతల బాలకృష్ణ, వంతల బాలయ్య, కొర్ర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మలపాలెంలో ఘనంగా అభయ లింగేశ్వర స్వామి ఆవిర్భావ దినోత్సవం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 31**: అల్లూరి జిల్లా జీకే వీధి మండలం సంకాడ గ్రామ పంచాయతీ పరిధిలోని నిమ్మలపాలెం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ అభయ లింగేశ్వర స్వామి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్నసంతర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త, మండల మాజీ సహ సమన్వయకర్త మామిడి నాగేంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి హిందూ బంధువులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు భారీగా పాల్గొన్నారు. అనంతరం బాలవికాస కేంద్రం మాతాజీ రేవతి ఆధ్వర్యంలో విద్యార్థులు కోలాటం, దింసా వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.కార్యక్రమంలో భాగంగా మామిడి నాగేంద్ర సత్సంగం ద్వారా భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షుడు మామిడి బాలయ్య, పూజారి మామిడి సత్యనారాయణ, మామిడి చిన్నబ్బాయి, యువజన సంఘం అధ్యక్షుడు డి సోమలింగం, ఎం లోకేష్ వర్మ, డి చలాన్, సిహెచ్ లక్ష్మణరావు, ఎం గిరి, డి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం "శ్రేష్ఠ దానం"

✸ రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, శ్రీకాకుళం. మార్చి 31 :**"నేత్రదానం" శ్రేష్ఠ దానమని, రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు అన్నారు. స్థానిక కాకి వీధికి చెందిన గంధం సరోజని (80సంవత్సరాలు), తనువుచాలించగా ఆమే నేత్రాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు రావడం అభినందనియమని ఆయన అన్నారు. నేత్ర దానం అనేది ఒక నష్టాన్ని అమూల్యమైన కానుకగా మార్చి, ఒక వ్యక్తి ప్రపంచాన్ని మళ్ళీ చూసేలా చేసే ఒక సురక్షితమైన, ప్రభావవంతమైన మార్గమని, నేత్రదానం మహాదానమన్నారు. గంధం సరోజని కుటుంబ సభ్యులు నేత్ర దానం చేయాలనుకోవటం ఆనందదాయకమని, కొడుకు గంధం సాగర్ కుమార్, గోవింద రాజులు, పి కుమార్ లకు, రెడ్ క్రాస్ ప్రతినిధి నేత్రదాన ప్రేరేపకులు కొల్లు సత్యనారాయణకు ప్రత్యేక ధన్యవాదాలన్నారు. నేత్ర సేకరణలో భాగముగా మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ఐ టెక్నీషియన్ పూతి సుజాత, సహాయకులు నంది ఉమాశంకర్ ద్వారా ఆమె కార్నియాలు సేకరించి, విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారన్నారు. సహకరించిన కుటుంబ సబ్యులకు పేరు పేరునా కృతజ్ఞతలని, కార్యదర్శి బి.మల్లేశ్వరరావు, కోశాధికారి కె.దుర్గా శ్రీనివాస్, ఇతర సభ్యులు అభినందించారు. నేత్రదానం పై అవగాహన, చైతన్యం ప్రజల్లో పెరుగుతుందని, రానున్న రోజులలో అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తామని, ఈ విధంగా నేత్రదానం ద్వారా మరొకరికి ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం కలుగుతుందని, అంధత్వ రహిత సమాజ స్థాపనకు యువత,ప్రజలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేత్ర దానం చేయాలనుకునే వారు 78426 99321 నంబరుకు సంప్రదించాలన్నారు.

# అధ్యాత్మిక శిక్షణా తరగతులు ప్రారంభం





**గాజువాక:పెన్ పవర్ ,మార్చి 31** చిన్న వయసు నుండే పిల్లలలో ఆధ్యాత్మికతను పెంపొందించాలానే లక్ష్యంతో శ్రీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సమ్మర్ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఆలయ చైర్మన్ దొడ్డి రమణ, ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల తెలిపారు. ఆలయం లో దీనికి సంబందించి మీడియా సమావేశం నిర్వహించారు. సనాతన ధర్మం పరిరక్షణ లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అన్నారు. వేసవి సెలవులలో 6సంవత్సరాలనుండి 18సంవత్సరాల వయసు కలిగిన పిల్లలకు సనాతన ధర్మం పై అవగాహనా కలిపించాలానే లక్ష్యంతో విష్ణుసహస్ర నామం, భగవతగీత, రామాయణం, పెద్దలు, గురువులపై భక్తి బావాలతో ఎలా మెలగాలి, మంత్ర ధ్యానం, విలువులతో కూడిన విద్య వంటి అంశాలపై ఏప్రిల్ 5 నుండి 45రోజులు పాటు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12గంటల వరకు నేర్పడం జరుగుతుందని . తరగతులు ఉచితంగా అందించడమే కాకుండా పిల్లలకు రుచికరమైన అల్పాహారం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని దొడ్డి రమణ తెలిపారు . ఆలయ ప్రధాన అర్చకులు ఉష శ్రీనివాస్చార్యులు, మాధవాచార్యులు, విజయ నాయక్, పెంటకోట రాజు,బి. వెంకటేష్, లాభాల దుర్గాప్రసాద్, రుక్మధరావు,కృష్ణ,సావిత్రమ్మ, పప్పుల ఆదిలక్ష్మి, పద్మ, నాగమణి, లక్ష్మమ్మ, చిట్టెమ్మ మరియు ఆలయ సేవకులు తదితరులు పాల్గొన్నారు

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## సోషల్ ఉపాధ్యాయుడు చల్లంగి సన్యాసిరావుకు ఘన వీడ్కోలు

- పదవి విరమణ కార్యక్రమంలో ఘన సన్మానం
- ఆయన సేవలను కొనియాడిన వక్తకు



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 31:**జీకే వీధి మండలం రింతాడలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో ఉపాధ్యాయుడు చల్లంగి సన్యాసిరావు పదవి విరమణ సందర్భంగా మంగళవారం పాఠశాల వద్ద ఘన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రింతాడ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, బంధుమిత్రులు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నేతలు, మరియు సన్యాసిరావు మాస్టర్ దగ్గర విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఉపాధ్యాయుని శాలువాతో గౌరవిస్తూ, ఆయనకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జీవిత చరిత్ర పుస్తకం బహుకరించబడింది.40 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా సేవ చేసి, అనేక మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దినందుకు ఆయనను పలువురు కొనియాడారు. పదవి విరమణ అనంతరం, కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవిస్తూ, ఆదివాసి సమాజానికి మేధోపరమైన సేవలు కొనసాగించాలని శుభాకాంక్షలు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమిత్ర, ఉపాధ్యాయ సిబ్బంది, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు, పాత్రికేయులు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, విద్యార్థులు, బంధువులు పాల్గొన్నారు.

## సహకార చట్టాలపై అవగాహనతోనే పారదర్శక సేవలు.

- డీసీఓ ఎం.వి. రామకృష్ణం రాజు




**పాడేరు, పెన్ పవర్ మార్చి 31:** సహకార సంఘాల బలోపేతానికి, పారదర్శక పాలనకు సహకార చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా సహకార అధికారి (ఇజా) ఎం.వి. రామకృష్ణం రాజు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ యూనియన్ సారధ్యంలో, రామదాసు సహకార శిక్షణా కేంద్రం పరిధిలోని అల్లూరి సీతారామరాజు జిల్లా సహకార శాఖ సిబ్బందికి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (గాూజా) సీఈఓలకు మరియు గిరిజన కోఆపరేటివ్ సహకార సంస్థల సిబ్బందికి మంగళవారం ఉదయం ఉదయం ఐటీడీఏ పరిధిలో గల కోపరేటివ్ కార్యాలయంలో ఒకరోజు స్వల్పకాలిక శిక్షణా కార్యక్రమన్ని రామదాసు కోఆపరేటివ్ సమస్త ప్రిన్సిపల్ డి శ్రీనివాసరావు నిర్వహించారు.
ఈశిక్షణ కార్యక్రమంలోని ముఖ్యాంశాలను
దీణూూ, సహకార సంఘాల ఆడిట్ పై ఈ శిక్షణా కార్యక్రమంలో నిర్వహించారు.
విధులు,బాధ్యతలు,ప్యాక్స్ (గాూజా) సీఈఓలు మరియు విభాగాధిపతులు చట్టపరమైన నిబంధనలను పాటిస్తూ రైతులకు, సంఘ సభ్యులకు మెరుగైన సేవలు ఎలా అందించాలో ఈ కార్యక్రమం ద్వారా వివరించారు.
సమస్యల పరిష్కారం, సహకార సంఘాల నిర్వహణలో ఎదురయ్యే సాంకేతిక మరియు చట్టపరమైన ఇబ్బందులను చట్ట పరిధిలో ఎలా పరిష్కరించుకోవాలో ఈ శిక్షణ ద్వారా తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రర్లు పి. కృష్ణ , పి సుబ్బారావు, లావణ్య, మరియు జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన సహకార శాఖ సిబ్బంది, ప్యాక్స్ సీఈఓలు, జిపిసిఎంఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ పంపిణీలో అలసత్వం ఉపేక్షించం ఏజెన్సీ లకు ప్రసాదుల అల్టిమేటమ్



**గాజువాక :పెన్ పవర్ ,మార్చి 31** తెలుగుదేశం పార్టీ ఆఫీసులో గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త, స్టేట్ సివిల్ సప్లై డైరెక్టర్, ప్రసాదుల శ్రీనివాస్ సమీక్షలు నిర్వహించారు . గాజువాక ప్రాంతం గ్యాస్ ఏజెన్సీ నిర్వహకులు ప్రజలకు గ్యాస్ సప్లై యుద్ధం బూచిగా చూపించి, గ్యాస్ నిల్వలో ఉన్న గృహిణులకు సప్లై చేయడంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని గ్యాస్ ఏజెన్సీలకు ఆదేశాలు జారీ చేశారు . హెచ్ పి ,ఇండియన్ , భారత్, ఏజెన్సీలు, భారత ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ,ప్రజలకు ఎటువంటి ఇబ్బందులకు గురి చేయకుండా ,వెంటనే గ్యాస్ సప్లై చేయాలి, ప్రజలు తమ వద్దకు తీసుకువచ్చిన ఫిర్యాదుల మేరకు ,గ్యాస్ ఏజెంట్ దగ్గర గ్యాస్ నిల్వ ఉన్న ,ప్రజలకు సకాలంలో అందించకుండా, వీరు పక్క దారిన వ్యాపారస్తులకు, వాణిజ్యదారులకు, పక్కదారిన వేరే రూపంలో సప్లై చేస్తున్నారని ప్రజలు గమనిస్తున్నారు ,వీటి పైన గ్యాస్ ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ , సివిల్ సప్లై డిపార్ట్మెంట్ ,సీక్రెట్ గా దర్యాప్తులు చేసి,చెకింగ్ నిర్వహించి గృహిణులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా చూడవలసిందిగా ,మీడియా ద్వారా కోరారు . బీసీ సెల్ అధ్యక్షుడు తమ్మిరే శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి, డి, వి ,సత్యారావు, 74 వార్డు అధ్యక్షుడు సింగూరు అనంతు ,75 వార్డు ప్రధాన కార్యదర్శి, మూలకలపల్లి పెంటయ్య, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు వంగలపూడి అప్పలరాజు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ రెహమాన్ 75 వార్డు క్లస్టర్ ఇంచార్జ్ , ఉరుకుటి అప్పలరాజు, నక్కా గంగరాజు సాయి రామ్ తదితరులు సమావేశం లో పాల్గొన్నారు.

## 75వ వార్డ్ లో అభివృద్ధి పనులనులకు 2 కోట్ల రూపాయలు విడుదల చేయనున్న :పల్లా







**గాజువాక :పెన్ పవర్ , మార్చి 31** పారిశ్రామిక ప్రాంతం గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ సూచన మేరకు, 75వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను వార్డు తెలుగుదేశం పార్టీ కమిటీ పర్యవేక్షించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న రోజుల్లో 75వ వార్డులో సుమారు 2 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారని తెలియజేశారు. వార్డు పరిధిలో ఉన్న గ్రామాలలో, కాలువలు, సిసి రోడ్లకు, కమ్యూనిటీ హాల్, పెండింగ్ వర్కులకు మొదట ప్రాధాన్యత ఇవ్వనున్నామని తెలియజేశారు.
త్వరలో వార్డులో ఉన్న గ్రామాల్లో పర్యటించి పెండింగ్ పనులును ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు నమ్మి అప్పారావు, ప్రధానకార్యదర్శి ములకలపల్లి పెంటయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు ఉరుకూటి అప్పారావు, గాజువాక నియోజకవర్గం ఎస్సి సెల్ అధ్యక్షుడు వంగలపూడి అప్పలరాజు, సీనియర్ నాయకులు మొల్లి రమణ, గాజువాక తెలుగుయువత సెక్రటరీ నక్కా గంగరాజు, జీవీఎంసీ ఇంజనీరింగ్ సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బూసిపుట్టులో ఆపరేషన్ వజ్ర ప్రహార్




- జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్.
- బూసిపుట్టు గ్రామంలో ప్రజలతో ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ కార్యక్రమం మరియు సైబర్ నేరాలపై అవగాహన, రోడ్ సేఫ్టీ గురించి కార్యక్రమం నిర్వహణ.
- గంజాయి నివారణే లక్ష్యంగా పోలీసుల సోదాలు మరియు అవగాహన సదస్సులు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 31.**గంజాయి సహా ఇతర మత్తు పదార్థాల సరఫరాకు చెక్ పెట్టే దిశగా కార్యాచరణ కొరకు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఐపీఎస్ ఆధ్వర్యంలో ఆర్ఆర్ విఎస్ అభిషేక్ డీఎస్పీ పాడేరు వారి పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అల్లూరి జిల్లా పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. “ఆపరేషన్ వజ్రప్రహార్” లో భాగంగా... మంగళవారం ఉదయం బూసిపుట్టు గ్రామంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించబడింది. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లో భాగంగా సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ప్రజల వివరాలు, వాహనాల వివరాలు మరియు అనుమానాస్పద వ్యక్తులపై పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక మరియు చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి “ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ” నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.

## 66 వార్డ్ లో మంచి నీటి బోరేవెల్ ఏర్పాటు



**గాజువాక :పెన్ పవర్ ,మార్చి 31** జీవీఎంసీ 66వ వార్డులో అభివృద్ధికి నోచుకోలేని ప్రాంతాలు కూడా శరవేగంగా జరుగుతున్నయని టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు . ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్ కణితి రోడ్డు 66వ వార్డులో మంచినీళ్లు ఇబ్బందులు ఉండటంతో, ఎండాకాలం తీవ్రతను గుర్తించి బోర్ వెల్ కోసం ప్రభుత్వ అధికారులుకు విన్నవించామన్నారు , పాత్ మున్సిపల్ ఆఫీసులో అంగన్వాడి స్కూలు, ఆరోగ్య కేంద్రం, మున్సిపల్ ఆఫీస్ కు సంబంధించి కొన్ని ఆఫీసులు ఉండటంతో వాళ్ళ ఇబ్బందులు గుర్తించి తక్షణమే బోర్వెల్ శాంక్షన్ చేసినందుకు గాజువాక శాసనసభ్యుడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . 20 నెలల్లోనే 80 శాతం వార్డులో పనులు పూర్తి చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని , రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, ప్రాంతం బాగోవాలన్నా,అందరూ సంతోషంగా ఉండాలన్న సంక్షేమం అభివృద్ధి, సమపాలుగా, అందించే నాయకుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు . గాజువాక నియోజవర్గం నలుమూలలు ప్రతి వార్డు లో రోడ్లు , డ్రైన్లు పనులు పూర్తి చేయగలుగుతున్నాం అని ,టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కి దక్కుతుందన్నారు , దగ్గరుండి పనులను పరిశీలించుటకు నిరంతరం శ్రమిస్తున్న వార్డు కమిటీ సభ్యులందరికీ వార్డ్ అధ్యక్షుడు గోమాడ వాసు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## విశాఖలో 'షీల్డ్ సొసైటీ' ప్రారంభం

సామాజిక, మానవ హక్కుల పరిరక్షణకేనన్న నిర్వాహకులు



**విశాఖ మార్చి 31(పెన్ పవర్)** సామాజిక మానవ హక్కుల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, న్యాయ సహాయం, సమాజాభివృద్దే లక్ష్యంగా విశాఖలోని ఆరిలోవ కాలనీలో 'షీల్డ్ సొసైటీ' (సోషల్ హ్యూమన్ రైట్స్ ఇంక్లూజిన్ ఎన్విరాన్మెంట్ లీగల్ ఎయిడ్ డెవలెప్మెంట్)ను ప్రారంభించామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపకులు జెర్రిపోతుల అప్పారావు, చిన్నమ్మలు, సంస్థ సీఈవో పిళ్ల సత్యస్వాతి, బీజేపీ నాయకులు, పిడుగురాళ్ళ, పల్నాడు జిల్లాలతో పాటు ఏపీ, తెలంగాణ ప్రాంతాల రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఆత్మకూరి కాశీ విశ్వనాథం, ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఆదిత్య రంగనాథ్ వెంపల తదితరులు మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, న్యాయం, బాధ్యతాయుత జీవన విధానం ఏర్పడేందుకు షీల్డ్ సొసైటీ కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమానికి స్థానిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, ప్రజలు హాజరై మద్దతు తెలిపారు. అంతేకాకుండా సమాజ సేవకు ఆసక్తి ఉన్నవారంతా తమ సంస్థలో భాగస్వాములు కావచ్చంటూ నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలసి ఈవీఎం గోదామును తనిఖీ చేసిన

- జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దీనిష్ కుమార్.



**పాడేరు, పెన్ పవర్ మర్చి : 31,** స్థానిక డిగ్రీ కళాశాల రూమ్ లో భద్రపరిచి ఉన్న ఈవీఎం గోదామును జిల్లాలో గల వివిధ ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈవీఎం గోదాంలో ఈవీఎంలను తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దీనిష్ కుమార్.

త్రైమాసిక తనిఖీల్లో భాగంగా మంగళవారం ఉదయం ఈవీఎం గోదాము ప్రధాన ద్వారం సీల్ ఓపెన్ చేయించి రూమ్ లో భద్రపరిచి ఉన్న ఇవిఏంలను, ఇ వి ఏం బాక్సులను ప్రధాన రాజకీయ పార్టీలతో కలిసి పరిశీలించి, ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. సీసీ కెమెరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు.తిరిగి ఈవిఏం గోదాం ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను వేయించి పరిశీలించారు. భద్రతా ప్రమాణాలపై అక్కడ అధికారులకు, పోలీస్ సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు. ఈ తనిఖీ లో భాగంగా విజిటింగ్ రిజిస్టర్ ను పరిశీలించినట్లుగా సంతకం చేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, వైఎస్ఆర్ సి పి ప్రధాన పార్టీల ప్రతినిధిలు, పాడేరు మండల్ తాసిల్దార్ బి.అరుణ్ చంద్ర, కలెక్టరేట్ సూపరిండెండెంట్ లక్ష్మయ్య , ఎలక్షన్ సెల్ అధికారులు, రెవిన్యూ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారున్నారు.


## ఖైదీల పట్ల వివక్ష తగదు..

## నాలుగవ అదనపు జిల్లా న్యాయమూర్తి అప్పలస్వామి.



**చీపురుపల్లి పెన్ పవర్ మార్చి 31 .** ఖైదీల పట్ల వివక్షత లేకుండా చూసుకోవాలని భారత దేశ అత్యున్నత న్యాయస్థానం వ్యవస్థ సుప్రీంకోర్టు జడ్జిమెంట్ మేరకు ప్రభుత్వ బోర్డ్ ఆఫ విజిటర్స్ ఫర్ ప్రిజనేర్స్ మంగళవారం ఏర్పాటు చేశారు . ఈ మేరకు నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి
బి.అప్పులస్వామి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఏ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో చీపురుపల్లి సబ్ జైల్ సందర్శించి తనిఖీ చేసినారు. కారాగారంలో ఉన్న ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించినారు. వీరికి పలు చట్టాలపై అవగాహన కల్పించినారు.ఖైదీల పట్ల సిబ్బంది గాని తోటి ఖైదీలు గాని ఎటువంటి వివక్షత చూపించరాదని గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ ను గూర్చి తెలియజేశారు. ఆ విధంగా ఖైదీల పట్ల విపక్షత చూపించిన యెడల కఠినమైన చర్యలు ఉంటాయని, ఆ విషయమై జైలు సూపర్డెంట్ గారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సబ్ జైల్లో కొనసాగుతున్న జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్ లను తనిఖీ చేసిరి.జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్స్ నిర్వహిస్తున్న విధులను పర్యవేక్షించారు .జైల్ క్లినిక్లను సందర్శించే న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్లు నిర్వహిస్తున్న విధులను గురించి ఆరా తీశారు. జైలులో ఉన్న ఖైదీల వివరాలను ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. ఖైదీలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నేర ప్రవృత్తిని విడనాడాలని మారుమనస్సు పొంది మంచి పౌరులుగా మెలగాలని హితవు పలికారు. సకాలంలో న్యాయ సహాయము అందించడానికి జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్లను ఏర్పాటు చేశామని వాటిని సక్రమంగా కొనసాగించాలని తెలియజేశారు. జైల్లో ఉన్న ముద్దాయిలకు ఉచిత న్యాయ సహాయము అందించడమే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ముఖ్య కర్తవ్యం అని తెలియజేశారు.రిమాండ్ లో ఉన్న ముద్దాయిలకు ఎవరు న్యాయవాది లేకుండా ఉండకూడదని అట్టివారికి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ న్యాయవాదిని ఉచితంగా అందిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. జైలులో అమలవుతున్న సౌకర్యాలు గురించి ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. వంటగదిని భోజనశాలను పరిశీలించారు. మరియు స్టోర్ రూమ్ సందర్శించి వంట సరుకులను పప్పు దినుసులను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో భాగంగ బిస్కెట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ అన్నపూర్ణమ్మ, చీపురుపల్లి ఆర్డీవో డి.ఎస్.పి.ఎస్ రాఘువులు తదితరులు పాల్గొన్నారు.

## సావనీరు ఆవిష్కరించిన అరుణోదయకి జేజేలు




**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 31:** భూమి–భుక్తి–విముక్తి పోరాటాలలో తన ఆట–పాట సాహిత్యంతో ప్రజలను చైతన్యం చేయడంలో కీలక కృషి చేస్తున్న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య 50 వసంతాలు పూర్తిచేసుకుని సావనీరు విడుదల చేసుకున్న సందర్భంగా మంగళవారం జగ్గంపేట మండలం రామవరం గ్రామపంచాయతీ రంగవల్లి నగర్ లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అరుణోదయ కి జేజేలు పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు అరుణోదయ సాంస్కృతిక సామాఖ్య సావనీరు పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రైతు–కూలీల కోసం, మహిళల కోసం, విద్యార్థుల కోసం, కార్మికుల కోసం, వారి హక్కుల కోసం జరుగుతున్న పోరాటంలో అరుణోదయ కీలక పాత్ర పోషించిందని, పోషిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజుబాబు, ఏ ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి కుంచె అంజిబాబు, పిఓడబ్ల్యూ స్త్రీ విముక్తి జిల్లా నాయకురాలు రెడ్డి దుర్గాదేవి, పి డి యస్ యు విజృంభణ రాష్ట్ర కార్యదర్శి కడితి సతీష్, రంగవల్లి నగర్ నాయకులు డాన్ శ్రీను, సత్తిబాబు, నూకరాజు, రంగవల్లి నగర్ ప్రజలు పాల్గొన్నారు.

# రెవెన్యూ అంశాలపై సత్వర పరిష్కారం- అలసత్వం వహిస్తే కఠిన చర్యలు.

- నమోదు అయినా అప్లికేషన్స్ వీఆర్వో తాసిల్దార్ లాగిన్ లో పెండింగ్ పెట్టుకోవద్దు.
- పి జి ఆర్ ఎస్, ఐ వి ఆర్ ఎస్ కాల్స్ పై గ్రామస్థాయిలో రెవెన్యూ సదస్సుల ద్వారా అవగాహన కల్పించాలి సమస్యను పరిష్కరించండి.
- జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమని శ్రీ పూజ



**పాడేరు, పెన్ పవర్ మర్చి : 31,** జిల్లా లో రెవెన్యూ సంబంధించిన అంశాలపై సత్వరమే చర్యలు తీసుకోవాలని,గ్రామ స్థాయిలో రెవెన్యూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఇంచార్జి జాయింట్ కలెక్టర్ తిరుమని శ్రీపూజ రెవెన్యూ అధికారులకు, సిబ్బందికి హెచ్చరించారు.

మంగళవారం కలెక్టర్ట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అల్లూరి జిల్లాలోని రెవెన్యూ అధికారులతో ఆమే రెవెన్యూ సమస్యలు, పిజిఆర్ఎస్, ఐవిఆర్ఎస్ కాల్స్, కెవైసి, కే సర్టిఫికెట్స్, రేషన్ పంపిణీ, పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ, స్మార్ట్ కార్డ్స్ పంపిణీ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సామీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్(ఇంచార్జి) మాట్లాడుతూ అవగాహన సదస్సులు గ్రామ స్థాయిలో రెవెన్యూ సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకసదస్సులు నిర్వహించాలన్నారు.

ఇచ్చిన ఫిర్యాదును క్షున్నగా పరిశీలించి, ఫిర్యాదును దారునితో చర్చించి వారి సమస్యకు పరిష్కార మార్గం చూపాలన్నారు.పరిష్కారం

అనంతరం ఐ విరస్ కాల్స్ పై రెవిన్యూ సదస్సులు ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించాలన్నారు,ూ+=ూ ద్వారా వచ్చే ఫిర్యాదులపై పూర్తి అవగాహనతో అధికారులు ఉండాలని, ఫిర్యాదును అత్యంత శ్రద్ధ వహించి సమస్యల పరిష్కారం జరిగే విదంగా వేగవంతం చేయాలన్నారు.

రీ సర్వే, న్యూటేషన్స్ ఫైల్స్ వివిధ స్థాయిల్లో పెండింగ్ లో ఉన్న పిటిషన్ వెంటనే క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని,అలాగే పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని పేర్కొన్నారు.

పూర్తిగా పరిశీలించి వచ్చిన రాజముద్ర పట్టాదార్ పాస్ పుస్తకాలను ఎటువంటి సవరణలు,లోపాలు లేకుండా చూసుకొని కార్యాలయంలో నిల్వ ఉంచుకోకుండా ఎప్పటికప్పుడు పట్టాదారులకు పంపిణీ ప్రక్రియను చేపట్టాలని ఆదేశించారు.

సివిల్ సప్లైస్ మరియు రేషన్ షాపుల తనిఖీలను నిరంతరం చేపట్టాలని, అలా తన్నిఖీలు నిర్వహించని తాసిల్దార్లపై చర్యలు ఉంటాయని, మండలాల్లో ఇంకను ఆఫ్ లైన్ లో రేషన్ పంపిణీ జరుగుతుందని, అన్ని ఆన్ లైన్ లో మాత్రమే రేషన్ పంపిణీలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అలా లేని వారిపై చర్యలు ఉంటాయని సంబంధిత అధికారులకు జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు.

'కులదృవ ప్రత్రాలనమోదు, సుమోటో డ్రైవ్' ద్వారా అర్హులైన వారికి కుల ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం జరగకుండా చూడాలని, వాటినమోదుపై టెక్నికల్ సమస్యలు ఉన్నప్పుడు జిల్లా రెవిన్యూ అధికారి ద్వారా పై అధికారులకు పిర్యాదు చేసి అప్లికేషన్ తిరిగి పంపించాలని తెలియజేశారు.

ూూ రావజు పోర్టల్ సేవలు, జుూూ ప్రొసీడింగ్స్, జిఓల అప్‌లోడింగ్ ప్రక్రియలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, కార్యాలయాల్లో 'ఈ–ఆఫీస్' ద్వారా మాత్రమే ఉత్తర, ప్రత్యుత్తరాల, పంపిణి వినియోగాన్ని విధిగా పాటించాలని పేర్కొన్నారు.పన్నుల వసూలు,వాటర్ టాక్స్ (నీటి పన్ను) వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, త్వరగా వసూలు జరిగే విధంగా చూడాలని సూచించారు. ఎన్నికలు,చీ౦ 516జు సివిల్ పనుల పురోగతిని సమీక్షించారు. తాసిల్దార్, విఆర్ఓ లాగిన్ లో ఉన్న పెండింగ్లో అప్లికేషన్లు వెంటనే ఎప్పటికప్పుడు పరిశీలించి, తదుపరి స్థాయాధికారులకు పంపించాలని సూచించారు. అలాగా లేనియెడల అప్లికేషన్లు పెండింగ్లో పెట్టుకుని ఉన్న వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమీక్షా సమావేశంలో ఇన్చార్జి డిఆర్ఓ, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.నీలకంఠేశ్వరరావు,జిల్లా,ఇంచార్జి ఆర్డీవో ఎంవీఎస్ లోకేశ్వరరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రసాదరావు,జిల్లా పౌరసరి పరాల అధికారి , వివిధ మండలాల తహశీల్దార్లు, డిప్యూటీ తాసిల్దార్, వీఆర్వోలు,రెవెన్యూ సిబ్బంది, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జర్రెలలో పంచాయతీ భవనం ఘనంగా ప్రారంభోత్సవం



- 10 లక్షలతో చేపట్టిన పంచాయతీ భవన నిర్మాణం.
- జర్రెల నుండి మండిభ నూతన రోడ్డును శంకుస్థాపనచేసిన.
- అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, పంచాయతీ సర్పంచ్ భాగ్య వతి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 31.**ముంచంగిపుట్టు మండలంజర్రెల పంచాయతీలో 10 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన నూతన పంచాయితీ భవనం అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం పంచాయతీ సర్పంచ్ బోర్గాం భాగ్య వతి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పంచాయతీ భవనం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని ఆయన అన్నారు. పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన భాగ్యవతి కృషి పట్టుదలతో నేడు జరల పంచాయతీ కేంద్రంలో ఎన్నో ఏలుగా పంచాయతీ భవనం లేకుండా ఉండేదని నేడు 10 లక్షల రూపాయలతో నూతన పంచాయతీ భవనం నిర్మించుకోవడం భాగ్యవతి కృషి ఎనలేనిది అని ఆయన అన్నారు. అనంతరం జర్రెల గ్రామం నుండి మండిభ గ్రామం వరకు అక్షరాల 1 కోటి 40 లక్షల రూపాయలు, పంచాయితీ రాజ్ నిధులతో కొత్త రోడ్డు పనులకు భూమి పూజ కార్యక్రమంలో కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ గతంలో గ్రామపంచాయతీ కార్యలయలు ఉండేవి కాదని, అంగన్వాడి భవనాలు ఉండేవి కాదని పాఠశాల ఉండి ఆయా పాఠశాలకు భవనాలు ఇప్పటికీ చాలా మారుమూల గిరిజన ప్రాంతాల్లో లేవని అన్నారు. పాడేరు ఐటిడిఏ పరిధిలో ఉండే పాఠశాలకు సుమారు 168 పాఠశాలలకు భవనాలు లేవని,కనీస సౌకర్యాలు లేనప్పుడు గిరిజన విద్యార్థులకు చదువు ఎలా అందుతుందని అన్నారు.గ్రామ సచివాలయాలు వ్యవస్థ అనేది మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయంలో,ప్రతి పంచాయతీకి లేదా రెండు పంచాయతీలు కలిపి ఒక గ్రామ సచివాలయ కార్యాలయం ఏర్పాటు చేశారని అన్నారు. ఆయా గ్రామ సచివాలయ పరిధిలో ఉండే గ్రామ ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేందుకు వెసులుబాటుగా పింఛను మొదలుకొని, సర్టిఫికెట్స్ ఇంటికి వచ్చి అందించిన దాఖలాలు ఉన్నాయని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో పింఛన్ ఇంటింటికి వెళ్లి వృద్ధులకు, వితంతువులకు పూర్తిస్థాయిలో అందించిన దాఖలలో లేవని అన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయంలో ఇంటింటికి రేషన్ వాహనం ద్వారా రేషన్ అందించే వారిని, కానీ ఈ కూటమి ప్రభుత్వం రేషన్ డిపోలలో ఇవ్వడంతో సుదూర ప్రాంతాల నుండి ప్రయాణించి అనేక ఇబ్బందులు పడుతూ,రేషన్ డిపో కి చేరుకొని రేషన్ తీసుకుంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం యొక్క అనాలోచిత నిర్ణయం వల్ల మరల అభివృద్ధి వెనక్కి వెళ్ళిపోతుందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి హయంలో ప్రజలకు చేరువగా సంక్షేమ పథకాలు అందించిన దాఖలాలు ఉన్నాయని గుర్తు చేశారు. మన గ్రామం బాగుండాలి, మన పంచాయతీ బాగుండాలి అనే సదుద్దేశంతో గ్రామ సచివాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన జర్రెల గ్రామపంచాయతీ సర్పంచ్ భాగ్యవతి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. అంతకుముందు మన గత ప్రభుత్వ హయాంలోనే మంజూరైన జర్రెల గ్రామం నుండి మండిభ గ్రామం వరకు సుమారు 1.40 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ రహదారి పనులు ప్రారంభం కావడం సంతోషంగా ఉందని అన్నారు. రోడ్డు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని కాంట్రాక్టర్‌కు స్పష్టంగా ఆదేశించాను. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం అందేలా పనులు నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏం పి పి అరిసెల సీతమ్మ, వైసీపీ ముంచంగిపుట్టు మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు పెదబయలు మండల పార్టీ అధ్యక్షుడు మజ్జి చంద్రు బాబు సర్పంచ్ లు సిరగం నరసింగ రావు, వేంగడ రమేష్ మండి బాబురావు, ఎంపీటీసీ మజ్జి సుబ్బమ్మ, అరకు నియోజకవర్గం కల్చరల్ వింగ్ అధ్యక్షుడు కొండలరావు, మండల ఉపాధ్యక్షులు సుబ్బారావు, మండల ప్రధాన కార్యదర్శిలు బుక్కి రాంప్రసాద్ గొల్లూరి సన్యాసిరావు, పాపారావు రాజారావు, రాంప్రసాద్, కూడ దాసు దేవ నైకం సురేష్ సుందర్ రావు ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పీ4 సొంతింటి కళ గృహ ప్రవేశం కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ జన్ని మత్స్య రాజు దొర



**హుకుంపేట మార్చి పెన్ పవర్ 31 :** గౌరవనీయు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరియు అరకు నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ శ్రీ సియ్యారి.దొన్నుదొర ఆదేశాలు మేరకు హుకుంపేట మండలం ముల్యపుట్టు పంచాయతీ మొట్టుమామిడి గ్రామం లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన పీఎం జన్మన్ పీ4 సొంతింటి కళ గృహ ప్రవేశం పండుగలు సాగింది.ఇల్లులేని అర్హులు అందరూ పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇల్లులు మంజూరు చేసింది అని హుకుంపేట మండలం క్లస్టర్ ఇంఛార్జ్ మరియు (ఉత్తమ కార్యకర్త)జన్ని మత్స్య రాజు దొర వివరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సతక.బొంజుబాబు, ప్రధాన కార్యదర్శి బొడ్డ.శ్యాంసుందర్, రైతు అధ్యక్షుడు మాతే.అప్పలకొండబాబు.అరకు అసెంబ్లీ అధికార ప్రతినిధి పట్టేబొయిన.శంకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కొర్ర నరసింగరావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు తామర్ల.సుబ్బారావు,వంతల.కోటేశ్వరావు,సీదరి.తెల్లన్న, హౌసింగ్ ఏఈ గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేవస్థానం రికార్డు అసిస్టెంట్ పడాల వెంకటరత్నం పదవీ విరమణ

**ఆలయ అధికారుల సన్మానం రిటైర్మెంట్ ప్రయోజనాల అందజేత**

**సింహాచలం, పెన్ పవర్, మార్చి 31 :** సింహాచలం దేవస్థానంలో రికార్డు అసిస్టెంట్గా సుదీర్ఘకాలం సేవలందించిన పడాల వెంకటరత్నం మంగళవారం పదవీ విరమణ చేశారు. 2003 నవంబర్ 23న కారుణ్య నియామకం ద్వారా విధుల్లో చేరిన ఆమె, దాదాపు 24 సంవత్సరాల పాటు అంకితభావంతో సేవలందించారు. పదవీ విరమణ సందర్భంగా వెంకటరత్నం కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు వారికి ఘన స్వాగతం పలికారు. నాదస్వర మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ఆలయ మర్యాదలతో వారిని ఆలయంలోకి ఆహ్వానించారు. ముందుగా వెంకటరత్నం ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకోగా వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. తదుపరి న్యూ క్యూ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సన్మాన కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటరత్నం అందించిన సేవలను ప్రశంసించారు. అనంతరం ఆమెను ఘనంగా సన్మానించి, నిబంధనల ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారులు, అధికారులు, పర్యవేక్షణ సిబ్బంది, పి.ఆర్.ఓలు, ఇతర ఉద్యోగులు, సిబ్బంది మరియు



వెంకటరత్నం కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# గోపాలపట్నం పోలీస్ స్టేషన్ను డిసిపి మేరీ ప్రశాంతి ఆకస్మిక తనిఖీ





**పోలీస్ సేవల మెరుగుదలపై దృష్టి**

**ప్రజలకు న్యాయం అందేలా చర్యలు**

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, మార్చి 31** : స్థానిక పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నం, మంగళవారం సాయంత్రం డిసిపి మేరీ ప్రశాంతి ఈరోజు గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులను సమగ్రంగా పరిశీలించి, పనితీరును మెరుగుపరచడానికి అవసరమైన సూచనలు మరియు సలహాలు అందించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించిన డిసిపి, స్టేషన్‌ను ఎల్లప్పుడూ శుభ్రంగా మరియు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కృషి చేయాలని ఆమె సిబ్బందిని ఆదేశించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం పోలీసుల బాధ్యతని పేర్కొన్నారు. అదే విధంగా చట్టవ్యతిరేకంగా ఫైర్ క్రాకర్స్ తయారు చేయడం లేదా నిల్వ చేయడం వంటి కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సమర్థమైన పోలీసింగ్‌కు కట్టుబాటు ఈ తనిఖీ ద్వారా పోలీస్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా, ప్రజలకు చేరువగా మార్చే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు డిసిపి తెలియజేశారు.


03

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

కోర్టు పబ్లికేషన్ యాడ్స్

కేవలం

యాడ్ 500/-


'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి


## అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి





**అంబాజీపేట, పెన్ పవర్, మార్చి 31:**అందరి సహకారంతో మాచవరం గ్రామాభివృద్ధికి కృషి చేయడం జరిగిందని సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి సుబ్బారావు అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం లో పాలకవర్గం చివరి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శాంతకుమారి మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో పోటి చేసి అన్నవర్గాల వారి సహకారంతో విజయం సాధించానని అన్నారు. అప్పటి నుండి గ్రామాభివృద్ధికి అహర్నిశలు శ్రమించి అభివృద్ధి చేయాడం జరిగిందన్నారు. అభివృద్ధి లో పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సహకారం మరువలేనిదన్నారు. గ్రామంలో ప్రభుత్వ సహకారంతో రహదారులు, తాగునీరు అభివృద్ధి చేసామన్నారు. కొంతమేర మురుగు కాలవలను నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ఎస్సీ కాంప్లెక్స్ భవన నిర్మాణానికి ప్రభుత్వం నుండి ఎమ్మెల్యే సహకారంతో నిధులు మంజూరు చేయించి భూమి పూజ కార్యక్రమం నిర్వహించామన్నారు. అయిదేళ్ళ పాలనలో గ్రామాభివృద్ధి కి కూటమి నాయకులు, గ్రామ పెద్దల సహకారం పాలకవర్గ సభ్యులు తో కలి మాచవరం గ్రామ పంచాయతీ ని అభివృద్ధి పథంలో నిలిపామని అన్నారు. ఈ సందర్భంగా వారి సహకారం మరువలేనిదన్నారు. పాలకవర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు. అనంతరం సర్పంచ్ శాంతకుమారి సుబ్బారావు లను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, సచివాలత సిబ్బంది పాల్గొన్నారు.

# ర్యాలిలో జగన్మోహిని కేశవ స్వామి కళ్యాణోత్సవాలు

నాలుగవ రోజు స్వామివారి సదస్యం (మహాదాశీర్వచనం)

**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 31**: కోనసీమ జిల్లాలోని ఆత్రేయపురం మండలం, ర్యాలి గ్రామంలో ఉన్న శ్రీ జగన్మోహిని కేశవ స్వామి దేవస్థానం లో మంగళవారం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి వారి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగానిర్వహించబడనున్నాయి ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు, ఖండవల్లి సీతారామాచార్యులు వేద పండితులు వెంకట అవధాని స్వామివారి కి ఉదయంఅభిషేకం, తులసిపూజ, అమ్మవారికి కుంకుమార్చన, నిత్య ఉపాసన, బలిహరణ, నీరాజనం, మంత్రపుష్పాలతో పాటు వేదపారాయణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సాయంత్రం స్వామివారి పూజా కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి బి వెంకటరమణమూర్తి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమం పాల్గొన్నారు. సదస్యం (మహాదాశీర్వచనం) అనంతరం భక్తులకు ప్రసాదాల పంపిణీ జరగనుంది.తదుపరి సాంస్కృతిక కార్యక్రమాల భాగంగా శ్రీ సత్య శ్రావణి నృత్యనికేతన్, రాజమహేంద్రవరం వారిచే భరతనాట్య నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయనున్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అసిస్టెంట్ అధికారులు వై.శ్రీనివాస్ ,దత్తు,పాల్గొననున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపను పొందాలని ఆలయ అధికారులు కోరారు.

## అనకాపల్లి జిల్లా పోలీసుశాఖలో ముగ్గురు అధికారులకు ఘన వీడ్కోలు

42, 35 ఏళ్ల సేవలకు గౌరవం, భావోద్వేగ వాతావరణంలో సత్కారం





**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 31:** పోలీసు శాఖలో సుదీర్ఘకాలం నిబద్ధతతో సేవలు అందించి పదవీ విరమణ పొందిన ముగ్గురు అధికారులకు అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ ఘనంగా వీడ్కోలు పలికింది. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమం భావోద్వేగభరిత వాతావరణంలో సాగింది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ వీడ్కోలు సభకు అదనపు ఎస్పీ ఎల్. మోహనరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పదవీ విరమణ పొందిన అధికారులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందినవారిలో బి.మల్లికార్జునరావు, అదనపు ఎస్సై, దేవరపల్లి పీఎస్, పి. సత్యనారాయణ, ఏఆర్ఎస్ఐ, పి.వెంకటరావు హెడ్ కానిస్టేబుల్, పరవాడ పీఎస్, వీరిలో మల్లికార్జునరావు, సత్యనారాయణలు 42 ఏళ్లు, వెంకటరావు 35 ఏళ్ల పాటు పోలీసు శాఖలో విశిష్ట సేవలు అందించారు.

ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, "పోలీసు వృత్తి ఎంతో కఠినమైనది, ఒత్తిడితో కూడుకున్నది. అలాంటి బాధ్యతాయుతమైన రంగంలో దశాబ్దాల పాటు క్రమశిక్షణతో సేవలందించడం ఎంతో గొప్ప విషయం. వీరి సేవలు శాఖకు గర్వకారణమని కొనియాడారు.

అలాగే, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆరోగ్యంగా, ప్రశాంతంగా జీవితం గడపాలని ఆకాంక్షిస్తూ, అవసరమైనప్పుడు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఓ సి.హెచ్. తిలక్ బాబు, ఇన్స్పెక్టర్లు లక్ష్మి, మన్మథరావు, కార్యాలయ సూపరింటెండెంట్లు దేవరాజు, ప్రతాప్ శేషయ్య, సీనియర్ అసిస్టెంట్ అప్పలరాజు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొని రిటైర్డ్ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వీడ్కోలు సభలో సహచరులంతా భావోద్వేగంతో వీరిని స్మరించుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# పిల్లల భవిష్యత్తు కోసం పొగాకు రహిత సమాజం



**బహిరంగ ధూమపానం, పాఠశాలల వద్ద విక్రయాలపై కఠిన చర్యలు**

**జిల్లా ఎస్పీ ఆదేశాలతో అనకాపల్లి జిల్లా పోలీసులు**

**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 31 :** పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం అనకాపల్లి జిల్లా పోలీసులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ ఎల్. మోహన రావు, రాష్ట్ర ప్రజారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. హైమావతి ఆధ్వర్యంలో పొగాకు నియంత్రణపై కఠిన చర్యలు అమలు చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేసే వారిపై, అలాగే విద్యాసంస్థల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టంను సమర్థవంతంగా అమలు చేసేందుకు, జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం మరియు సంబంధ్ హెల్త్ ఫౌండేషన్ సహకారంతో జిల్లాలోని పోలీసు అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పొగాకు రహిత సమాజం కోసం కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి సంవత్సరం సుమారు 48వేలు మంది పొగాకు సంబంధిత వ్యాధులతో మరణిస్తున్నారు.

మొత్తం క్యాన్సర్ కేసుల్లో 40 శాతం నోటి మరియు ఊపిరితిత్తుల క్యాన్సర్లలో 90 శాతం పొగాకు వల్లే వస్తున్నాయి.

రాష్ట్రంలో ప్రతిరోజూ సుమారు 250 మంది బాలలు కొత్తగా పొగాకు వ్యసనానికి బానిసలవుతున్నారు. "పెద్దవారు వ్యసనంలో చిక్కుకున్నా, మన పిల్లలను ఈ ప్రమాదం నుంచి కాపాడటం మనందరి బాధ్యతని అదనపు ఎస్పీ ఎల్. మోహనరావు తెలిపారు. కోటా సెక్షన్ 6(బి): విద్యాసంస్థల చుట్టూ 100 గజాల పరిధిలో పొగాకు విక్రయం నిషేధం

కోటా సెక్షన్ 4: బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధం, అన్ని పోలీస్ స్టేషన్లలో "నో స్మోకింగ్" బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశాలు

జువెనైల్ జస్టిస్ చట్టం సెక్షన్ 77, పిల్లలకు పొగాకు విక్రయిస్తే 7 ఏళ్ల వరకు జైలు, రూ.1లక్ష వరకు జరిమానా, పిల్లల్లో పెరుగుతున్న పొగాకు వినియోగం, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ ఎస్తేరు రాణి తెలిపిన వివరాల ప్రకారం, 13–15 ఏళ్ల వయస్సు గల పిల్లల్లో 33.6 శాతం మంది పొగాకు వినియోగం చేస్తున్నట్లు సర్వేలు సూచిస్తున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఆరోగ్య, విద్యాశాఖలు కలిసి "పొగాకు రహిత విద్యాసంస్థ కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్.బి డీఎస్పీ జి.ఆర్.ఆర్. మోహన్, ఇన్‌స్పెక్టర్లు బాల సూర్యరావు, లక్ష్మి, గణేష్, జిల్లాలోని ఎస్.హెచ్.ఓలు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారి పి.ఎస్. మూర్తి, సంబంధ్ హెల్త్ ఫౌండేషన్ ప్రతినిధులు ప్రమోద్ కుమార్, మనస్విని, రేవతి శెట్టి తదితరులు పాల్గొన్నారు. సమాజం సహకారం అవసరం. పొగాకు రహిత సమాజ నిర్మాణంలో ప్రజల సహకారం కీలకమని పోలీసులు స్పష్టం చేశారు. ముఖ్యంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల్లో అవగాహన పెంచాలని పిలుపునిచ్చారు.



## నేటి నుంచి శబలా భోజనాల సంబరాలు

- ఏప్రిల్ 1 నుండి 5 తేది వరకూ నిర్వహించె శబల భోజనాలనం జయప్రదం చేయండి
- మిల్లెట్స్ రాంబాబు.





**విశాఖ మార్చి 31(పెన్ పవర్)**శబల భోజనాలను జయప్రదం చేయండి అని మిల్లెట్స్ రాంబాబు పిలుపునిచ్చారు. మంగళవారం మధ్యాహ్నం విశాఖపట్నం లోని సింహాచలం కొత్త గోశాల వద్ద శబల భోజనాల పండుగ గురించి సేవ్ సంస్థ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సేవ్ సంస్థ ఆధ్వర్యంలో ఐదు రోజులు పాటు ఉచితంగా నిర్వహించె శబల భోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇందుకు గాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సేవ్ సంస్థ కో ఆర్డినేటర్ సురేంద్రనాద్ మాట్లాడుతూ ఈ శబల భోజనాలు పండుగను జయప్రదం చేయాలని కోరారు. వేలాది మంది ఈ భోజనాలు పండుగను జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎపి నర్సరీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల చలపతి రావు, తులసి నేచురల్స్ సత్యనారాయణ, ఉత్తర ఆంధ్ర జర్నలిస్ట్ ప్రంట్ అధ్యక్షులు వర్మ, ప్రకృతి వ్యవసాయదారుల సంఘం అధ్యక్షులు వర్మ, మేంగొ మేన్ అప్పాజీ, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొత్తపాలెం ఆదర్శనగర్‌లో నూతన భవన ప్రారంభోత్సవం



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, మార్చి 31**: జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెం, ఆదర్శనగర్‌లో శ్రీ పైడిమాంబ నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు బెహరా భాస్కరరావు ముఖ్య అతిథిగా హాజరై భవనాన్ని ప్రారంభించి, కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి సంఘాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. నాయి బ్రాహ్మణ సంఘం సమాజ సేవలో ముందుండి పనిచేయాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి నాయి బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు హరిపాక పెంటారావు, ఉపాధ్యక్షులు చల్లపల్లి అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి వేంకటాపు నూకరాజు, రాష్ట్ర అధ్యక్షులు కుదిరిల్ల వెంకట్రావు పాల్గొన్నారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి దేవగుప్త రమేష్, జిల్లా అధ్యక్షులు యాదవ సుబ్బారావు, క్యాషియర్ వీరేశ్వరపు త్రినాధ రావు, జిల్లా ఉప కార్యదర్శి గులిమి నారాయణరావు, జిల్లా యువజన కార్యదర్శి మల్లువలస రాధాకృష్ణ, రామేశ్వరకు మహేష్ హాజరయ్యారు.

మహిళా కమిటీ అధ్యక్షురాలు చల్లపల్లి లీలాకుమారి, కొడమంచిలి బాచి, కె. కొండబాబు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. సంఘం స్థానిక నాయకత్వం నుండి అధ్యక్షులు పెదపూడి త్రినాధరావు, కార్యదర్శి పెదపూడి రాజు, ఉపాధ్యక్షులు కొడమంచిలి రాజు, ఉపకార్యదర్శి కోట కన్నయ్య, క్యాషియర్ కొడమంచిలి రవి, ముఖ్య సలహాదారు జొన్నాడ శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పేలూరి లోవరాజు, సహాయ కార్యదర్శి సాగరపు షణ్ముఖరావు, ప్రచార కార్యదర్శి ద్రాక్షార బాబురావు పాల్గొన్నారు. ఇతర ప్రముఖులలో కళాకారుల సంఘం ఉపాధ్యక్షులు ఇప్పిలి తిరుమలరావు, ముఖ్య సలహాదారు కందికొండ శ్రీను, గులిమి వెంకటరావు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కార్యక్రమం అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేసి, సంఘ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

# పౌల్ట్రీ రంగంలో నమక్కల్ మోడల్‌ను అధ్యయం కోసం కమిటీ ఏర్పాటు

**– కలెక్టర్ కీర్తి చేకూరి**




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 31** పౌల్ట్రీ రంగం ఎదుర్కొంటున్న సమస్యలకు తమిళనాడులోని నమక్కల్ మోడల్‌ను అధ్యయనం చేసి జిల్లాలో అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తూ, పౌల్ట్రీ అభివృద్ధి, ఎగుమతుల విస్తరణపై సమగ్ర అధ్యయనం చేయాలని ఆదేశించారు. జిల్లాలో పౌల్ట్రీ రంగం ఎదుర్కొంటున్న సమస్యలకు సమగ్ర పరిష్కార మార్గం, రైతులకు స్థిరమైన ఆదాయం, ఎగుమతుల అవకాశాలను విస్తరించడం ప్రధాన ఉద్దేశ్యంగా ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పౌల్ట్రీ రైతులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ , పౌల్ట్రీ పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రభుత్వం, అధికారులు, రైతులు సమన్వ యంతో పనిచేయాల్సిన ఉందన్నారు. పౌల్ట్రీ పరిశ్రమ సవాళ్లు, మార్కెట్ పరిస్థితులు, ఉత్పత్తి వ్యయాలపై చర్చించినట్లు తెలిపారు. గుడ్ల ఎగుమతుల అవకాశాలు, విలువ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధి పై చర్చించి, కొత్త మార్కెట్లను పరిశీలించినట్లు చెప్పారు. పౌల్ట్రీ రంగం అభివృద్ధి కోసం ఆధునిక సదుపాయాలు కలిగిన వ్యాధి నిర్ధారణ, టాక్సికాలజీ ప్రయోగశాల ఏర్పాటు అవసరాన్ని ఆమె ప్రస్తావించారు. ఈ అంశంపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. పౌల్ట్రీ రైతులు , అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ గుడ్ల ధరల్లో స్థిరత్వం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామన్నారు. ఉత్పత్తి వ్యయాలు పెరుగుతున్న నేపథ్యంలో మద్దతు ధరలు అవసరమని, మార్కెట్ స్థిరీకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక అధికారి డా. టి. శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్ (కొవ్వూరు) డా. బి. జయప్రకాశ్, డీడీ (ఏహెచ్) రాజమహేంద్రవరం డా. ఎం.వి. లు, పీడీ ఏపీఎంఐపీ దుర్గేష్, ఐపీవో రాజమహేంద్రవరం సూర్యప్రకాశ్, ఏపీపీఎఫ్ అధ్యక్షుడు సుబ్బారావు, కార్యదర్శి పి. సుబ్బారెడ్డి, ఎన్ఈసీసీ చైర్మన్ కె.వి. ముకుందరెడ్డి, ఎన్ఈసీసీ గోదావరి జోన్ ఎం. శ్రీనివాసరావు, ఏపీపీఎఫ్ కార్యదర్శి ఎం.ఆర్.కె. రెడ్డి పాల్గొన్నారు.

## అడ్డతీగల మండలపరిషత్ సర్వసభ్య సమావేశం.. పంచాయతీప్రజాప్రతినిధులపై ప్రశంసల జల్లు...






**అడ్డతీగల, పెన్ పవర్, మార్చ్31:** మంగళవారం అడ్డతీగల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బొడ్డపాటి.రాఘవ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎం.పి.డీ.వో ఏ.వి.వి కుమార్, తాసిల్దార్ దొరకయ్య, జడ్పిటిసి మద్దాల. వీర్రాజు, ఆర్.బ్ల్యూ. ఎస్..ఏ. ఈ చందు, హౌసింగ్ ఏఈ రాజశేఖర్ బాబు, ఐ.సి.డి.ఎస్.. పిఓ క్రాంతి కుమారి , వైద్యాధికారులు, వెలుగు ఏపీఎం బి. అప్పారావు, ఎన్.ఆర్.జీ.ఎస్ ఏపీఎం చిరంజీవి , విద్యుత్ శాఖ ఏఇ, అటవీశాఖ అధికారి, విద్య శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మరికొంతమంది అధికారులు హాజరవగా, ఎక్సైజ్, ఆర్ అండ్ బి, తదితర కొన్ని శాఖల అధికారులు గైరాజరయ్యారని ఎంపీపీ బొడ్డపాటి. రాఘవ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులే హాజరవకపోతే ఇక ప్రజా ప్రతినిధులు అభివృద్ధిపై ఎవరితో చర్చిస్తారని ఆమె ప్రశ్నించారు.

జడ్పిటిసి మద్దాల. వీర్రాజు మాట్లాడు తూవేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని, మండలంలోని 99 గ్రామాలకు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా హ్యాండ్ బోర్లు పై ప్రత్యేక దృష్టి సారించాలని జడ్పిటిసి అధికారులకు విజ్ఞప్తి చేశారు. జడ్పిటిసి మద్దాల. వీర్రాజు సర్పంచులతో మాట్లాడుతూ మీ గ్రామాల్లో చెడిపోయిన హ్యాండ్ బోర్లు ఉంటే నేరుగా ఎంపీపీకి, ఎంపీడీవో కి తెలియపరచవచ్చని అన్నారు. అనంతరం పదవీకాలం ముగుస్తున్న సర్పంచులు వార్డు మెంబర్లకు అధికారులు ప్రజాప్రతినిధులు వారు చేసిన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాలసుబ్రమణ్యం, ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి.





**గోకవరం పెన్ పవర్ మార్చి 31:--** నాలుగు రోజుల క్రితం గోకవరం లోని జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి రాజమండ్రిలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో మృతి చెందాడు. దీనికి సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి గోకవరం గ్రామానికి చెందిన గోకవరం గ్రామం మురళి నగర్ నివాసేన మంగరౌతు వెంకట రమణ గోకవరంలోని శాఖ కార్యాలయం ఎదురుగా తన స్కూటీపై వస్తుండగా ఎదురుగా వస్తున్న ఒక లారీ అద్దానికి ఢీకొని వెనుక చక్రంలో పడడంతో తీవ్ర గాయాలు పాలయ్యాడు స్థానికులు హుటాహుటిన రాజమండ్రిలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు చికిత్స పొందుతూ మూడు రోజులు మృత్యువుతో పోరాడి సోమవారం రాత్రి మరణించినారు, పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి దర్యాప్తు చేపడుతున్నారు. ఇదిలా ఉండగా మంచి స్వభావం కలిగిన మంగరౌతు వెంకటరమణ మృతి పట్ల గోకవరం గ్రామంలో విషాదం అలముకున్నాయి.

## ఉంగుటూరు రైతులు లేకపోతే సొసైటీలు లేవు : చైర్మన్ గన్ని వీరాంజనేయులు





**పెన్ పవర్ -- ఏలూరు జిల్లా, ఉంగుటూరు । మార్చి 31**

రైతుల ఆదరణ లేకపోతే సహకార సంఘాలు ముందుకు సాగలేవని, రైతుల అవసరాల కోసం నిరంతరం పనిచేసే సొసైటీలు మరింత అభివృద్ధి చెందుతాయని అఫ్కాట్, డీసీసీబీ చైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు.

ఉంగుటూరు మండలం దిచేర్లోలు విశాల సహకార సంఘం (నారాయణపురం సొసైటీ) సర్వసభ్య సమావేశం మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సమావేశానికి సొసైటీ చైర్మన్ కడియాల రవిశంకర్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో 2058 సహకార సంఘాలు, 13 జిల్లాల డీసీసీబీలను అఫ్కాట్ నియంత్రిస్తూ ఏటా రూ. 1 లక్షా 60 వేల కోట్ల టర్నోవర్ సాధిస్తోందని తెలిపారు.

అఫ్కాట్ వంటి స్వయం ప్రతిపత్తి సంస్థకు చైర్మన్‌గా తనను నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే టికెట్ రాకపోయినా పార్టీకి విధేయత కారణంగానే తనకు ఈ అవకాశం దక్కిందని పేర్కొన్నారు. గత పాలకుల కారణంగా ఏలూరు డీసీసీబీ రూ.100 కోట్ల నష్టాల్లో ఉండగా, తాను చైర్మన్‌గా వచ్చిన 8 నెలల్లోనే బ్యాంకును నష్టాల నుంచి బయటకు తీసుకొచ్చామని కూటమి ప్రభుత్వ ఘనతగా వివరించారు. అలాగే బ్యాంకు డిపాజిట్లు రూ.1970 కోట్ల నుంచి రూ.2260 కోట్లకు పెంచి ఏలూరు డీసీసీబీని అగ్రగామిగా నిలిపామని చెప్పారు. రాష్ట్రంలో తొలిసారిగా ఏలూరు జిల్లాలో సొసైటీల్లో ఆన్‌లైన్ వ్యవస్థను నెలరోజుల క్రితమే ప్రారంభించామని తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలో మెట్టప్రాంత రైతులు రూ.500 కోట్ల టర్నోవర్, ఆక్వా రైతులు రూ.600 కోట్ల టర్నోవర్‌ను బ్యాంకుల ద్వారా నిర్వహిస్తున్నారని, అందులో కనీసం రూ.200 కోట్ల లావాదేవీలు సొసైటీల ద్వారా జరిగితే సహకార సంఘాల రూపురేఖలు మరింత మారుతాయని పేర్కొన్నారు.

సొసైటీ చైర్మన్ రవిశంకర్ మాట్లాడుతూ సొసైటీ కార్యాలయాన్ని రూ.70 లక్షలతో కార్పొరేట్ బ్యాంకు తరహాలో ఆధునీకరించామని, ఇది రైతుల సహకార ఫలితమని అన్నారు.

నాచుగుంట, వరిధి, యుర్రమళ్ల, గొల్లగూడెం, రాచూరులో ఎల్‌పాయింట్ల గోదాములు విస్తరిస్తే ఎరువుల నిల్వలు పెరిగి రైతులకు మేలు జరుగుతుందని టీడీపీ మండల అధ్యక్షుడు వేములపల్లి సుధీర్ సూచించారు. దీనిపై స్పందించిన గన్ని, సొసైటీ తీర్మానం పంపితే 20 రోజుల్లో అనుమతులు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.

అలాగే దొడే రాజేష్ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని గన్ని అవిష్కరించారు. కొలుతు ఎమ్మెల్యే వత్సముట్ల ధర్మరాజు కూడా కార్యక్రమంలో పాల్గొని, ఆధునీకరించిన సొసైటీలో పలు విభాగాలను గన్నితో కలిసి ప్రారంభించారు. సొసైటీ ప్రాంగణానికి స్వర్గీయ మాజీ మంత్రి చింతలపాటి వరప్రసాదరావు పేరును నామకరణం చేశారు.

ఈ కార్యక్రమంలో త్రిసభ్య కమిటీ సభ్యుడు బొట్టా దుర్గారావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు అమ్మణ్ణి గంగాధరరావు, నారాయణపురం సర్పంచ్ దీక్ష అలకనం, మాజీ సర్పంచ్ అక్కిన నాగమణి, భీమడోలు ఏఎంసీ చైర్మన్ శేషను శేషగిరి, మారిశెట్టి ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షుడు గోలి ప్రసాద్, సొసైటీ సీఈవో అయ్యంకి రంగనగేష్, సిబ్బంది, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మారేడుమిల్లి బస్సు సర్వీసుల నిలుపుదల సరికాదు: లోతా రామారావు



**గంగవరం /రాజవొమ్మంగి, పెన్ పవర్, మార్చి 31:**నర్సీపట్నం ఆర్టీసీ డిపో అధికారులు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా నర్సీపట్నం--మారేడుమిల్లి బస్సు సర్వీసులను ఆకస్మికంగా నిలిపివేయడం సరైంది కాదని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు తీవ్రంగా ఖండించారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ, ఇటీవల సీఎం కార్యక్రమం కారణంగా నర్సీపట్నం నుంచి ఉదయం, మధ్యాహ్నం నడిచే మారేడుమిల్లి బస్సు సర్వీసులను అర్ధాంతరంగా నిలిపివేశారని తెలిపారు. అదే విధంగా నర్సీపట్నంలో పండగ సందర్భంగా విశాఖపట్నం తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధికంగా వస్తారని తెలిసినా, ఏకైక మారేడుమిల్లి సర్వీసును కూడా నిలిపివేయడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏజెన్సీ ప్రాంతాలకు నడిచే సర్వీసులపై అధికారులకు ఎందుకు నిర్లక్ష్యం చూపుతున్నారో స్పష్టంచేయాలని ఆయన ప్రశ్నించారు. విశాఖపట్నం వైపు 50కి పైగా సర్వీసులు కొనసాగుతున్నప్పటికీ, ఏజెన్సీ ప్రాంతానికి వెళ్లే బస్సులను మాత్రమే నిలిపివేయడం అన్యాయమని విమర్శించారు.ఈ విషయంపై నర్సీపట్నం డిపో మేనేజర్‌ను సంప్రదించినప్పటికీ స్పందించలేదని రామారావు తెలిపారు. ఇలాంటి ఘటనలు మరలా పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, లేదంటే ప్రయాణికులతో కలిసి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

## మద్యం డబ్బుల కోసం గొడవ... యువకుడు ఉరివేసుకుని మృతి



**చింతూరు,పెన్ పవర్ మార్చి 31:**చింతూరు మండలం బీసీ కాలనీలో విషాద ఘటన చోటుచేసుకుంది. బాసిబోయిన కృష్ణవంశీ (25) అనే యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, కృష్ణవంశీ తండ్రి వెంకన్న తాపీ పనులు చేస్తూ జీవనం సాగించేవాడు. అయితే కృష్ణవంశీకి మద్యం సేవించే అలవాటు ఉండేది. తరచూ మద్యం కోసం డబ్బులు కావాలంటూ ఇంట్లో భార్యతో గొడవపడుతూ, డబ్బులు ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరింపులకు దిగేవాడని తెలిసింది. ఇదే క్రమంలో మంగళవారం కూడా మద్యం సేవించి ఇంటికి వచ్చిన అతను మరలా డబ్బులు కావాలని భార్యను అడిగాడు. ఆమె వద్ద డబ్బులు లేవని చెప్పడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ సమయంలో గేదెలు ఇంటికి వచ్చే సమయం కావడంతో భార్య గోదావరి ఒడ్డుకు వెళ్లింది. సాయంత్రం సుమారు నాలుగున్నర గంటల సమయంలో తిరిగి ఇంటికి వచ్చేసరికి కృష్ణవంశీ ఇంటి వద్ద తాటాకు పాక దూలానికి చీరతో ఉరి వేసుకుని కనిపించాడు. వెంటనే కుటుంబ సభ్యులు, స్థానికుల సహాయంతో అతన్ని చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## ప్రజాసైన్స్ ఉద్యమంలో ప్రజలు భాగస్వాములు కావాలి



**రాజమహేంద్రవరం పెన్ పవర్ మార్చి 31:**జన విజ్ఞాన వేదిక , ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో మంగళవారం అక్షర దీక్ష ఆచార్యులు సంస్మరణ సభ సందర్భంగా "వర్తమాన సమాజంలో శాస్త్రీయ అవగాహన" అనే అంశంపై సెమినార్ జరిగింది. ప్రధాన వక్తగా హాజరైన జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపక సభ్యులు మాజీ పార్లమెంట్ సభ్యులు మిడియం. బాబురావు మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో శాస్త్రీయ ప్రాముఖ్యతను వివరించారు. కుల మత ప్రాంతాలక తీతంగా మానవ సమానత్వాన్ని బోధించేది సైన్స్ మాత్రమేనని తెలియజేశారు .సైన్స్ విషయ పరిశీలన, ప్రయోగాలు చేయడం, ఫలితాలను విశ్లేషించడం, సిద్ధాంత ప్రతిపాదన చేయడం నిరూపిస్తుందని తెలియజేశారు. ప్రజలందరూ శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిం చుకుంటూ ప్రజాసైన్స్ ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. అక్షర దీక్ష ఆచార్యులు గోదావరి జిల్లా లలో అక్షరాస్యత కోసం చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు కే భీమయ్య ,ఎన్ రవిబాబు, యుటిఎఫ్ సహ అధ్యక్షురాలు ఎం విజయ గౌరీ ,రూపస్ రావు శ్రీమణి అనిత రాజేశ్వరి, జీ తాతారావు, రంగవల్లి, శ్రీరాములు, శ్రీదేవి గోపాల్ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com